


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 73, పేజీలు - 08

శనివారం, ఆగష్టు 16, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## ఎర్రకోటపై త్రివర్ణ పతాకం రెపరెప

- దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 'ఆపరేషన్ సిందూర్' పేరుతో వాయుసేన హెలికాప్టర్ల ప్రత్యేక ప్రదర్శన
- ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీలోని ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతం "జన గణ మన" ఆలపించారు. దేశ వ్యాప్తంగా జెండా పండుగ ఘనంగా జరుపుకున్నారు. ప్రధాని మోదీ రికార్డు స్థాయిలో 12వ సారి ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేశారు. అత్యధిక పర్యాయాలు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన మూడో నేతగా మోదీ నిలిచారు. ఈ జాబితాలో దివంగత ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, "ప్రతి ఏడాది జరుపుకునే ఈ జెండా పండుగ దేశంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేస్తూనే ఉంది. ఎడారుల నుంచి హిమాలయాల వరకు సముద్రాల నుంచి ప్రజలు ఉన్న ప్రాంతాల



వరకు భారతదేశంలోని ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం ఎగరాలి" అని అన్నారు.

### వీర సైనికులకు సెల్యూట్..

'ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం ధైర్యసాహసాలను ప్రదర్శించింది. భారత సైనికులకు ఎర్రకోట నుండి సెల్యూట్ చేసే అవకాశం

2లో..

## ప్రపంచ నగరాలతో పోటీ పడుతూ ముందుకెళ్తున్నాం

- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్
- గోల్కొండ కోటలో పతాకావిష్కరణ
- రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని చారిత్రాత్మక గోల్కొండ కోటలో ఘనంగా వేడుకలు జరిగాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు తెలంగాణ పోలీసు బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పరేడ్‌లో పలు పోలీసు బెటాలియన్లు ఆకట్టుకునే కవాతు ప్రదర్శించాయి. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గోల్కొండ కోట పరిసరాలు జాతీయ పతాకాల రెపరెపలతో, దేశభక్తి నినాదాలతో ఉద్విగ్నంగా మారాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

2లో..

## హైదరాబాద్‌లో డ్రైవర్ లెస్ బస్సులు

- దేశంలోనే తొలిసారి



2లో..

## ఉచిత బస్ ప్రయాణంతో సూపర్ 6 సూపర్ హిట్

- స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం
- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- దారి పొడవునా సీఎంకు మంగళహారతులతో మహిళల ఘన స్వాగతం



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు మహిళలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. స్త్రీ శక్తి పేరుతో ప్రవేశ పెట్టిన ఉచిత బస్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించే

2లో..

## సంక్షేమానికి సాటి లేదు, అభివృద్ధికి అడ్డు లేదు

- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు

- కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు తిరుగులేదని స్పష్టం
- 2027 డిసెంబర్‌కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటన
- రాష్ట్ర పునర్నిర్మాణమే ఏకైక లక్ష్యంగా ముందుకెళ్తున్నామని వెల్లడి

**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడ్ న్యూస్ వినిపించారు. డీఎస్సీ అభ్యర్థులకు తీపికబురు వినిపించారు. ఏపీ మెగా డీఎస్సీ ఫలితాలను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ నెలాఖరు నాటికి డీఎస్సీ నియామకాలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మెగా డీఎస్సీ ద్వారా సుమారుగా 16 వేలకుపైగా ఉపాధ్యాయుల భర్తీని చేపడుతున్నారు. ఈ నియామకాలకు సంబంధించిన డీఎస్సీ పరీక్షలను జూన్ నుంచి జూలై వరకు నిర్వహించగా డీఎస్సీ ఫలితాలను ఇటీవల ప్రకటించారు. మిగతా ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఆగస్ట్ నెలాఖరు నాటికి డీఎస్సీ నియామకాలు చేపడతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. 2014-19 మధ్యకాలంలో దేశంలోనే టాప్ త్రీ రాష్ట్రాలలో ఏపీని నిలిపామన్న చంద్రబాబు 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు. ఏపీ బ్రాండ్‌ను నాశనం చేశారన్న చంద్రబాబు రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం పాలనతో పోలవరం, అమరావతి నిలిచిపోయాయని రాష్ట్రానికి పెట్టుబడులు ఆగిపోయాయని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ఏపీ ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ఎన్డీఏ కూటమికి అధికారాన్ని అప్పగించారన్న చంద్రబాబు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా



సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద రాష్ట్రంలోని 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులను బడికి పంపే తల్లులకు తల్లికి వందనం పథకం అమలు

2లో..

## జమ్మూ కాశ్మీర్ క్లౌడ్‌బరస్ట్‌లో 60 దాటిన మృతులు

- వందలమంది ఆచూకీ గల్లంతు



శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) జమ్మూ కాశ్మీర్ కొండల్లో గురువారం సంభవించిన క్లౌడ్ బరస్ట్ పదుల సంఖ్యలో ప్రాణాలను బలితీసుకున్న సంగతి తెలిసిందే కిష్త్వార్ జిల్లాలోని మచైల్ మాతా దేవి మార్గంలో వెళ్తున్న యాత్రికులపై ఆకస్మిక వరదలు విరుచుకుపడ్డాయి. ఈ ఘటనలో క్రమ క్రమంగా మరణాల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు ఈ ప్రకృతి ప్రకోపంలో చనిపోయిన వారి సంఖ్య 60 దాటినట్లు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. మరో 100 మందికిపైగా గాయాలపాలైనట్లు తెలిపారు. ఇక ప్రమాద సమయంలో ఆ ప్రాంతంలో దాదాపు 1200 మంది ఉన్నారని స్థానికులు ఇచ్చిన సమాచారంతో అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో వందల మంది ఆ వరదల్లో

2లో..

## ఫ్యూచర్ సిటీ అంటే రేవంత్ గుర్తొచ్చేలా నిర్మిస్తా

- క్రెడాయ్ సమావేశంలో సీఎం రేవంత్ భరోసా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కులీ కుతుబ్ షా చార్మినార్ కట్టారు, ఔటర్ రింగ్ రోడ్డును వైఎస్ నిర్మించారు, హైటెక్ సిటీని చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేశారు, వాళ్లు ఇక్కడ లేకపోయినా వారి పేర్లు చెప్పుకుంటున్నాం, వారిని గుర్తు చేసుకుంటున్నాం అలాగా ఫ్యూచర్ సిటీ అంటే రేవంత్ పేరు గుర్తుకు వచ్చేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



2లో..

## దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'



- ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రకటన

- 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అభివృద్ధి లక్ష్యం
- కీలక ప్రాంతాలకు పటిష్ఠమైన భద్రతా కవచం ఏర్పాటు
- శ్రీకృష్ణుడి ఆయుధం స్ఫూర్తితో ఈ మిషన్‌కు నామకరణం
- మారుతున్న యుద్ధ రీతులకు అనుగుణంగా రక్షణ వ్యవస్థ ఆధునికీకరణ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ రక్షణ రంగంలో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు 2035

2లో..

## హైడ్రా కీలక నిర్ణయం

- మరో 13 చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ డెవలప్‌మెంట్ అండ్ రీకన్స్ట్రక్షన్ అథారిటీ (హైడ్రా) తన కార్యకలాపాలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించింది. పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న హెచ్‌వైడీఆర్ఏ, ఇప్పటికే ఆరు చెరువులను అభివృద్ధి చేయగా మరో 13 చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిలో బతుకమ్మ కుంట పునరుద్ధరణ పనులు విశేష ప్రశంసలు అందుకున్నాయి. అయినప్పటికీ కొన్ని సామాజిక మాధ్యమాలు, స్వార్థ ప్రయోజనాలతో పనికట్టుకుని హెచ్‌వైడీఆర్ఏ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయని హెచ్‌వైడీఆర్ఏ అధికారులు పేర్కొన్నారు.

### - తమ్మిడికుంట చెరువుపై ఆరోపణలు, వాస్తవాలు..

గతంలో మాదాపూర్‌లోని శిల్పారామం ముందు వర్షపు నీరు నిలిచి ట్రాఫిక్ సమస్యలు సృష్టించేవి. దీనికి పరిష్కారంగా, ఆరు చెరువుల పునరుద్ధరణలో భాగంగా తమ్మిడికుంట చెరువును హెచ్‌వైడీఆర్ఏ పునరుద్ధరించింది. చెరువులో పూడిక తీసి, వరద కాలువను మళ్లించడం వల్ల ఇప్పుడు

2లో..

## ఏపీ రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



2లో..

## రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన "ఎట్ హోమ్" కార్యక్రమం రాజకీయ ప్రముఖుల కలయికకు వేదికైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సీఎం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు,



2లో..

# ఎర్రకోటపై త్రివర్ణ పతాకం రెపరెప

నాకు లభించింది. మన సైనికులు శత్రువులను వారి ఊహకు మించి దెబ్బకొట్టారు. 1947లో మన దేశం ఎన్నో ఆకాంక్షలు, అవకాశాల కోసం స్వతంత్ర రాజ్యంగా మారింది. దేశం ఆకాంక్షలు నెరవేరుతున్నాయి. కానీ వాటిని మించిన సవాళ్లు దేశాన్ని వెంటాడుతున్నాయి. మహాత్మ గాంధీ సూత్రాలను అనుసరించి, ఆనాడు రాజ్యాంగ సభ సభ్యులు చాలా ముఖ్యమైన పాత్ర పోషించారు. భారత రాజ్యాంగం గత 75 సంవత్సరాలుగా ఒక లైట్‌హౌస్‌గా దేశ ప్రజలకు మార్గాన్ని చూపుతోంది" అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. "ప్రకృతి గత కొంతకాలం నుంచి మనందరినీ పరీక్షిస్తోంది. కొన్ని రోజులుగా దేశంలోని పలు రాష్ట్రాలు, ప్రాంతాలు ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్నాయి. కొండచరియలు విరిగిపడటం, భారీ వర్షాలు, వరదలు లాంటి అనేక ఇతర విపత్తులను ఎదుర్కొంటున్నాం. బాధితులకు మా ప్రగాఢ సానుభూతి ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి సహాయక చర్యల్లో నిమగ్నమై వారికి అండగా నిలుస్తున్నాయి." ఈ స్వాతంత్ర్య వేడుక 140 కోట్ల ప్రజల సంకల్పాల పండుగ. ఈ స్వాతంత్ర్య దినోత్సవం ఎందరో మహనీయుల త్యాగాల ఫలం. దేశంలోని ప్రతి హృదయం ఎంతో ఉత్సాహంతో కనిపిస్తోంది. దేశం నిరంతరం ఐక్యతా స్ఫూర్తిని కొనసాగిస్తోంది' అని మోదీ అన్నారు.

### -సింధు జలాల ఒప్పందాన్ని భారత్ అంగీకరించబోదని స్పష్టీకరణ

ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. "నీళ్లు, రక్తం ఎప్పటికీ కలిసి ప్రవహించవు" అని పునరుద్ఘాటించారు. మన దేశానికి చెందిన నీటిని పాకిస్థాన్‌తో పంచుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మన భూములు దాహంతో అల్లాడుతుంటే, శత్రువుల నేలలను తడపడానికి మన నీటిని వాడుకున్నారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. భారతదేశానికి చెందిన నీటిపై మనకు, మన రైతులకు పూర్తి హక్కు ఉంటుంది. దేశ, రైతుల సంక్షేమం కోసం సింధు జలాల ఒప్పందాన్ని మేం అంగీకరించడం లేదు" అని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా తేల్చిచెప్పారు.
ఈ స్వాతంత్ర్య దినోత్సవం 140 కోట్ల మంది భారతీయుల సంకల్పాలకు ప్రతీక అని మోదీ అభివర్ణించారు. దేశం సాధించిన సమిష్టి విజయాలను చూసి గర్వపడాల్సిన తరుణమిదని అన్నారు. ఎడారులు, హిమాలయ శిఖరాలు, సముద్ర తీరాలు అనే తేడా లేకుండా దేశంలోని ప్రతి మూల నుంచి ఒకే నినాదం వినిపిస్తోందని, అదే ప్రాణం కంటే ప్రియమైన మాతృభూమి గీతమని పేర్కొన్నారు. గత 75 ఏళ్లుగా భారత రాజ్యాంగం మనకు మార్గనిర్దేశం చేస్తోందని గుర్తుచేశారు. "వికసిత భారత్" నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

### - సామాన్యులకు 'డబుల్' దీపావళి కానుక

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఒక తీపి కబురు అందించారు. ఈ ఏడాది ప్రజలకు "డబుల్ దీపావళి" కానుక ఇవ్వబోతున్నట్లు ప్రకటించి, సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించే దిశగా కీలక హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిత్యం ఇంట్లో వాడే వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ని భారీగా తగ్గించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "ఈ దీపావళికి నేను మీకు డబుల్ దీపావళిని జరిపించబోతున్నాను. దేశ ప్రజలకు ఒక పెద్ద బహుమతి అందబోతోంది. సాధారణ గృహ వినియోగ వస్తువులపై జీఎస్టీలో భారీ కోత ఉంటుంది" అని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ రేట్లను సమీక్షించడం తక్షణ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త తరం జీఎస్టీ సంస్కరణలను సిద్ధం చేస్తోందని మోదీ వెల్లడించారు. ఇదే సందర్భంగా పాలన, పన్నుల విధానం, ప్రభుత్వ సేవల వంటి కీలక రంగాల్లో నూతన తరం సంస్కరణలను వేగవంతం చేసేందుకు ఒక ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ ప్రకటించారు. "మేము నెక్స్ట్-జనరేషన్ సంస్కరణల కోసం ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అన్ని రకాల సంస్కరణలను తీసుకురావడమే ఇప్పుడు మా లక్ష్యం" అని ఆయన తెలిపారు. భారతదేశంలో జీఎస్టీ విధానం అమలులోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2017లో ప్రారంభమైన జీఎస్టీ, దేశ పరోక్ష పన్నుల వ్యవస్థను ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ప్రతిపాదిత సంస్కరణలు పన్నుల విధానాన్ని మరింత సరళతరం చేసి, పారదర్శకతను పెంచుతాయని భావిస్తున్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన ఈ 'డబుల్' హామీతో, రాబోయే దీపావళి పండుగ నాటికి పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు వస్తాయోనని పౌరులు, వ్యాపార వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# ప్రపంచ నగరాలతో పోటీ పడుతూ ముందుకెళ్తున్నాం

రాష్ట్ర సాధన కోసం పోరాడిన యోధులకు నివాళులర్పించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు, కొత్త ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగుదలపై దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఒక్కటే ఉందని త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. తెలంగాణను కేవలం 20 నెలల కాలంలోనే పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రతో దేశానికి రోల్ మోడల్‌గా నిలిపినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన నిత్యావసరాలు అందుబాటు ధరల్లో అందించే లక్ష్యంతో రేషన్ షాపుల ద్వారా 'సన్న బియ్యం' పంపిణీని ప్రారంభించామన్నారు. రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచేలా జూలై 14 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించినట్లు వెల్లడించారు. 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణాలను మాఫీ చేసి, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్రను సృష్టించామని సీఎం చెప్పారు. అన్నం పెట్టే రైతు అప్పుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో 'ఇందిరమ్మ రైతు భరోసా' కింద ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామన్నారు. కేవలం 9 రోజుల్లో 70 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు జమ చేశామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మందికి కూడా ఈ సాయం అందించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని ప్రకటించారు. పదేళ్ల తర్వాత పేదల సొంతింటి కలలను సాకారం చేసేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల' నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లను మంజూరు చేశామని, వీటి కోసం రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నట్లు సీఎం తెలిపారు.

# హైదరాబాద్‌లో డ్రైవర్ లెస్ బస్సులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మరో కీర్తి దక్కించుకుంది. దేశంలోనే తొలి సారిగా డ్రైవర్ రహిత బస్సులు నగరంలో అందుబాటులోకి వచ్చాయి.

ఈ బస్సుల్లో డ్రైవర్ ఉండదు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అదే స్పీడ్ కంట్రోల్ చేసుకుంటుంది, స్పీడ్ బ్రేకర్స్ వచ్చినప్పుడు అదే బ్రేక్స్ వేసుకుంటుంది. ఇప్పటికే ఆ బస్సులు ఐఐటీ హైదరాబాద్లో వినియోగిస్తున్నారు. పూర్తి స్థాయిలో త్వరలోనే ఎంపిక చేసిన మార్గాల్లో వినియోగించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పుడు ఈ బస్సుల్లో ప్రయాణం ఆసక్తి కరంగా మారుతోంది. హైదరాబాద్ లో డ్రైవర్ రహిత బస్సులు వచ్చేసాయి. ఐఐటీ హైదరాబాద్‌అభివృద్ధి చేసిన అటానమస్నావిగేషన్డేటా అక్విజిషన్ సిస్టం టెక్నాలజీని వినియోగించి ఈ డ్రైవర్ రహిత బస్సులను అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం మూడు రోజుల నుంచి ఇవి క్యాంపస్లో వినియోగిస్తున్నారు. దేశంలోనే తొలిసారిగా ఐఐటీ హైదరాబాద్డ్రైవర్ రహిత బస్సులను అందుబాటులోకి తెచ్చారు. ఇవి పూర్తిగా విద్యుత్తుతో నడుస్తాయి. ప్రస్తుతం వర్సిటీలో రెండు రకాల బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. అందులో ఒకటి సిక్స్‌సీటర్, మరొకటి ఫోర్టీన్ (14) సీటర్ బస్ గా ఉన్నాయి. వీటిల్లో ప్రయాణించిన వారి అభిప్రాయాలు.. సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నారు. పూర్తి సాంకేతికత ఆధారంగా వీటి ప్రయాణం కొనసాగుతోంది.

ఐఐటీ హైదరాబాద్లోని ప్రత్యేక పరిశోధన విభాగం 'టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్‌అటానమసనావిగేషన్' ఈ డ్రైవర్ లెస్బస్సులో ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుక్కొంది. ఐఐటీ క్యాంపస్లో విద్యార్థులు, సిబ్బంది ఈ డ్రైవరు రహిత బస్సుల్లో మెయిన్గేటు నుంచి వర్సిటీలోని అన్ని చోట్లకు ప్రయాణిస్తున్నారు. డ్రైవర్రహిత బస్సుల్లో అమర్చిన అటానమస్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ సిస్టమ్ బస్సు వేగాన్ని కంట్రోల్ చేయడానికి ఉపయోగ పడతాయని సిబ్బంది వివరించారు. బస్సు ప్రయాణిస్తున్న సమయంలో దానికి ఏవైనా అడ్డుగా వస్తే, ఏఐ టెక్నాలజీ ద్వారా వాటిని గుర్తించి, సురక్షితమైన దారిలో ప్రయాణించేలా సాంకేతికత ను రూపొందించారు. ఈ బస్సుల్లో ప్రయాణించిన వారి నుంచి చాలా వరకు సానుకూల స్పందన వచ్చిందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పుడు ఈ బస్సుల గురించి తెలుసుకోవటానికి హైదరాబాదీలు ఆసక్తి చూపుతున్నారు.

# ఉచిత బస్ ప్రయాణంతో సూపర్ 6 సూపర్ హిట్

ముందు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల ఇంటికే పరిమితమైతే ఆర్థికంగా రాష్ట్రం కానీ, దేశం కానీ పురోగతి సాధించదని అందుకే వారిని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఏ కార్యక్రమంలో చేపట్టినా తన మదిలో ముందుగా మహిళలే మెదులుతారని అందుకే వారికి చేయూత ఇచ్చే కార్యక్రమాలు తీసుకొస్తున్నామని అన్నారు. దీపం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఇప్పుడు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు మహిళలు ప్రశాంతంగా లేరని, ఆనందంగా గడిపిన క్షణాలు కూడా వాళ్లకు గుర్తు లేవని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అలాంటి భయాలు లేకుండా ఉచిత బస్‌లో మహిళలు ఎక్కడైనా తిరిగి రావచ్చని అన్నారు. రాష్ట్రంలో ఏ కార్యక్రమం చేపట్టినా పవన్ కల్యాణ్ అండగా ఉంటున్నారని, బీజేపీ సహకారం ఉంటుందని చంద్రబాబు గుర్తు చేశారు. అందుకే ప్రజలకు మంచి చేయడంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని అన్నారు.మంచి పనులు చేయండి అండగా ఉంటాను అంటూ మొదటి నుంచి చెబుతున్న వ్యక్తి పవన్ కల్యాణ్. ఆర్థిక స్వతంత్ర్యం కోసం మహిళలకు ఉచిత బస్ ఫెసిలిటీ కల్పించాలని నిర్ణయం తీసుకున్నాం.

మీ ఆనందం కోసం మేం పని చేస్తున్నాం. ప్రధానమంత్రి మోదీ వికసిత్ భారత్ అంటే స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా నేను పని చేస్తున్నాను. ఆరోగ్యం, ఆనందం, ఆదాయం అందరికీ ఉండాలనే లక్ష్యంతో ఉన్నాం. మీ మొహాల్లో ఆనందం చూస్తుంటే పూర్వ జన్మ సుకృతంగా అనిపిస్తుంది. స్త్రీ శక్తిని ఆగస్టు 15న ప్రారంభించాలని మొదటి నుంచి అనుకున్నాం. ప్రతి ఆడబిడ్డ బస్ ఎక్కి ఏ ప్రాంతానికైనా స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈరోజు సూపర్ 6 సూపర్ హిట్.మహిళలు పుట్టినప్పటి నుంచి ఎవరో ఒకరిపై ఆధార పడాల్సి వస్తోందని అన్నారు చంద్రబాబు. అలాంటి పరిస్థితి లేకుండా ఉండేందుకే తాను సీఎం అయినప్పటి నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ప్రవేశ పెట్టినట్టు చెప్పారు. ఈసారి కూడా అలాంటి కార్యక్రమాలు తీసుకొస్తున్నామని వివరించారు. "గత ఐదేళ్లలో మహిళలు ఎప్పుడూ నవ్వలేదు. రోడ్డుపైకి వస్తే ఇంటికి వెళ్తామని భరోసా లేకుండా పోయింది. ఇప్పుడు నిర్భయంగా ఉండొచ్చు. మహిళలు తల్లిదండ్రులపై, భర్త, తర్వాత బిడ్డల ఆధార పడకుండా ఉండటానికే ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నాను. అందుకే డ్వాక్రా సంఘాలు పెట్టాం. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పని చేశాను. ఆర్టీసీ బస్‌లలో రిజర్వేషన్ పెట్టాం. ఉద్యోగాలను రిజర్వేషన్లు తీసుకొచ్చాం. ఆర్టీసీ కండక్టర్లు మహిళలు ఉన్నారు కానీ డ్రైవర్లుగా లేరు. త్వరలోనే అదీ జరుగుతుంది. ఎలక్ట్రిక్ బస్‌లు ఎక్కువ వస్తే నడపడం ఈజీ అవుతుంది అప్పుడు కచ్చితంగా మహిళా డ్రైవర్లను చూడొచ్చు. త్వరలోనే వాళ్లను డ్రైవింగ్ సీటులో చూస్తాం. నాడు దీపం పథకం ప్రవేశం పెట్టాం. ఇప్పుడు ఉచితంగా మూడు సిలిండర్‌లు ఇస్తున్నాం. ఇవాళ ఉచిత బస్ ప్రయాణం వల్ల రెండు వేల రూపాయల వరకు మిగులుతుందని తగ్గుతుందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు."ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో చెప్పామన్నారు చంద్రబాబు. ఇప్పటికే 16వేల ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ఈ నెలాఖరుకు ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని అన్నారు. కచ్చితంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేశామన్నారు. అన్న క్యాంటీన్‌లు పెట్టామని సూపర్ 6 పూర్తిగా అమలు చేశామని పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలలోకి వచ్చిన శ్రీ శక్తి ఉచిత బస్ పథకం ద్వారా పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్‌లలో మహిళలు ఎలాంటి డబ్బులు ఇవ్వకుండానే ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఏ బస్ ఎక్కినా ఎంత దూరం వెళ్లినా ఉచితమేనన్నారు. "రాష్ట్రంలోని 11449 బస్సుల్లో 8458 బస్సులను శ్రీ శక్తి కోసం సిద్ధం చేశాం. ప్రతి మహిళ, యువతి చదువుకోవడానికి, ఉద్యోగానికి ఉచితంగా వెళ్లి రావచ్చు. వృద్ధులు పుణ్య క్షేత్రాలు తిరిగి రావచ్చు. వ్యాపారాలు చేసే మహిళలు కూడా ఎక్కడికైనా వెళ్లి వ్యాపారాలు చేసుకోవచ్చు. రెండు కోట్ల అరవై రెండు లక్షల మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధి జరగనుంది." తెలిపారు.అన్నగా ఈ వరం మహిళలకు ఇస్తున్నానని ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఎక్కడా చెల్లించాల్సిన పని లేదని అన్నారు. "ఒకప్పుడు సీట్లు రిజర్వ్ చేశాం. ఇప్పుడు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించాం. మీ ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే చాలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. విద్యార్థులు కూడా ఫ్రీగానే వెళ్లి రావచ్చు. అన్ని బస్‌లు కండీషన్‌లో ఉన్నాయి. రిపేర్ చేయడానికి మనుషులను పెట్టాం. ఏ బస్ ఎక్కడ ఉందో సెల్ ఫోన్‌లో చూసుకోవచ్చు. రాష్ట్రంలో 129 డిపోలు, 423 సబ్ స్టేషన్ ఉన్నాయి. మహిళలకు ఉచితంగా సేవ చేయడమే వారి పని ఎక్కడైనా వాళ్లు ఫెయిల్ అయితే రోడ్డుపైకి తానే వస్తాను అన్నారు. అలాంటి పరిస్థితి రాదని సిబ్బంది అంతా కష్టపడే వాళ్లేనని అన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. పార్శిల్ సర్వీస్లు, ఆర్టీసీ బిల్డింగ్‌లు రెంట్‌కు ఇవ్వడం వంటి కార్యక్రమాలతో నష్టాలను పూడ్చుకోవచ్చని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్‌లు వస్తే కూడా చాలా ఖర్చులు తగ్గుతాయని అన్నారు. అందుకే ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్‌లే కొంటామన్నారు. ఈ ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోతున్నామనే ఆలోచన వద్దని అన్నారు చంద్రబాబు. వారిని ఏ విధంగా ఆదుకోవాలో ప్రత్యేకంగా సబ్ కమిటీ వేశామని వారి సూచనలతో ముందుకెళ్తామన్నారు.

# హైడ్రా కీలక నిర్ణయం

అక్కడ నీరు నిలవడం లేదు. ఈ చెరువు ఎఫ్‌టీఎల్ విషయంలో కూడా హెచ్‌వైడీఆర్ఏ స్పష్టత ఇచ్చింది. హెచ్ఎండీఏ 2014లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ ద్వారా 2016లో ఫైనల్ నోటిఫికేషన్ ద్వారా తమ్మిడికుంట ఎఫ్‌టీఎల్‌ను 29.26 ఎకరాలుగా నిర్ధారించింది. ఈ పరిధిలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగార్జున స్వచ్ఛందంగా భూమిని అప్పగించి, చట్టపరంగా పరిహారం తీసుకున్నారు. అయితే ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసిన కొందరు వ్యక్తులు, హెచ్‌వైడీఆర్ఏ కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ హెచ్‌వైడీఆర్ఏ ఎల్లప్పుడూ చట్టబద్ధంగానే వ్యవహరిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

### - గతంలో ఈవీడీఎం రంగులే.. అసహజ రంగులు లేవు..

గతంలో జీహెచ్ఎంసీలో భాగంగా ఉన్న ఈవీడీఎం వాహనాలకు వాడే రంగులే కొనసాగుతున్నాయి. 7 ఏళ్లుగా ఇవే రంగులు కొనసాగుతున్నాయనే విషయం మీడియా గుర్తించాలి. గతంలో ఈవీడీఎం అని ఉంటే ఇప్పుడు హైడ్రా పేరుతో ఉన్నాయి. అక్షరాలు మారాయి, లోగో మారింది తప్ప రంగు మారలేదు. అసహజ రంగులు ఎక్కడా లేవని పేర్కొంది. కానీ కొన్ని సామాజిక మాధ్యమాల్లో అసహజ రంగులాంటూ వార్తలు రావడం పట్ల విచారం వ్యక్తం చేసింది.

### - హైడ్రాకు సంబంధం లేకపోయినా..

కూకట్పల్లి – హైటెక్ సిటీ వంతెన వద్ద వర్షం నీరు నిలిచిపోతే ట్రాఫిక్, జీహెచ్ఎంసీ అధికారులు కలసి వంతెన పారాపెట్ వాల్ కి రంధ్రం చేసి నీటిని బయటకు పంపారు. ఇక్కడ వంతెన స్ట్రక్చర్ దెబ్బతినకుండా జాగ్రత్త పడ్డారు. ఈ విషయాన్ని స్ట్రక్చరల్ ఇంజనీర్స్ కూడా ధృవీకరించారు. సదుద్దేశంతో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చేసిన పనికి లేనిపోని దురుద్దేశాలు ఆపాదించడం తగదు. ఈ పనితో హైడ్రాకు ఎలాంటి సంబంధం లేకపోయినా హైడ్రాకు అంటకట్టి ఒక పద్ధతి ప్రకారం కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. గతంలోనూ అనేక అంశాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ప్రజలు ఈ విషయాలను అర్థం చేసుకోవాలని, వాస్తవాలను గ్రహించాలని హైడ్రా విజ్ఞప్తి చేస్తోంది.

# ఏపీ రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

### - హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి (ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ 'ఎట్ హోం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

రాష్ట్రంలోని రాజకీయ, న్యాయ, పరిపాలన రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో రాజ్‌భవన్ ప్రాంగణం సందడిగా మారింది. గవర్నర్ ఏర్పాటు చేసిన ఈ తేనీటి విందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి హాజరయ్యారు.

పవన్ కల్యాణ్ కూడా తన భార్య అన్నా లెజినోవాతో కలిసి విచ్చేశారు. వీరితో పాటు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో పాటు ఇతర ఉన్నతాధికారులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో 'పద్మ' పురస్కార గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రముఖులు ఒకరినొకరు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ 'ఎట్ హోం' కార్యక్రమం, రాష్ట్రంలోని ప్రముఖుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించే వేదికగా నిలిచింది.

# సంక్షేమానికి సాటి లేదు, అభివృద్ధికి అడ్డు లేదు

చేస్తున్నామన్న చంద్రబాబు రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నామని వివరించారు.
దీపం -2 పథకం కింద మహిళలకు ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని నేటి నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రాగా మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేశామన్న చంద్రబాబు ఈ నెలాఖరు కల్లా నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంపు.. 4000 సెలూన్లకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, కల్లుగీత కార్మికులకు పది శాతం లిక్కర్ షాపులు, బార్లు, మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం, చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ . పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత కరెంట్ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని సీఎం నారా చంద్రబాబు నాయుడు వివరించారు. ప్రజలకు వేగంగా, పారదర్శకంగా పాలన అందించాలనే ఉద్దేశంతో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ తీసుకువచ్చినట్లు చంద్రబాబు వివరించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌరసేవలు అందిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు.

# జమ్మూ కాశ్మీర్ క్లౌడ్‌బరస్ట్‌లో 60 దాటిన మృతులు

కొట్టుకుపోయి ఉంటారని భావిస్తున్నారు.ఆకస్మిక వరదల్లో గల్లంతైన వారిని గుర్తించేందుకు రెండోరోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేసి క్లౌడ్ బరస్ట్ పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు వెల్లడించారు. ఇక మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. సంఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ మరింత వేగంగా చేసేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకున్నాయి. అయితే అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితుల కారణంగా హెలికాప్టర్లను రంగంలోకి దించడం వీలు పడటం లేదని అధికారులు వెల్లడించారు.జమ్మూ కాశ్మీర్ పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనిక బృందం ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు లభ్యమైన 60కి పైగా మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు స్పష్టం చేశారు. గురువారం జమ్మూ కాశ్మీర్ కిష్త్వార్ జిల్లాలోని మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు నది దాటుతుండగా ఒక్కసారిగా క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకుంది. దీంతో ఆకస్మిక వరదలకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గల్లంతయ్యారు. నదికి ఇరువైపులా ఉన్న బిల్డింగ్‌లు, దుకాణాలు కుప్పకూలిపోయాయి. ఇక క్లౌడ్ బరస్ట్ కారణంగా మచైల్ మాతా దేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# ఫ్యూచర్ సిటీ అంటే రేవంత్ గుర్తొచ్చేలా నిర్మిస్తా

క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. సంపాదించింది ఎవరైనా తీసుకెళతారేమో కానీ సమాజానికి ఇచ్చింది ఎవరూ తీసుకెళ్లలేరన్నారు. నాకు వేరే కోరికలేం లేవు, హైదరాబాద్ ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతా భవిష్యత్ లో వందేళ్లు, వెయ్యేళ్లు చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. నాకు తెలంగాణను అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి, తపన ఉంది నాకు వయసు ఉంది, ఓపిక ఉంది, అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని క్రెడాయ్ ప్రతినిధులకు పిలుపునిచ్చారు.అపోహలు, అనుమానాలను దాటుకుని రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అపోహలు సృష్టించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకోవాలనుకునేవారికి కనువిప్పు కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. ప్రభుత్వం పాలసీ, కన్స్ట్రక్షన్ రెండూ రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకుండా చూడటం వల్లే మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నామని గుర్తు చేశారు. నాయకుల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు కొంతకాలం ఇలాంటి అనుమానాలు, అపోహలకు తావిస్తుంది పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది మాది అని భరోసా ఇచ్చారు.రాజకీయ నాయకులు సృష్టించే అపోహలకు మీరు ఊతం ఇస్తే నష్టపోయేది మీరేనని అలాంటి అపోహలను తొలగించడానికే ఇక్కడికి వచ్చానన్నారు. ఇతర దేశాల ప్రతినిధులను ఇక్కడ పెట్టుబడులకు ఆహ్వానించే మేము ఇక్కడే ఉన్న మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం?.పెట్టుబడుల విషయంలో మీకే మా మొదటి ప్రాధాన్యత అని హామీ ఇచ్చారు. కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న విశాల దృక్పథం ఉన్న వాడిని కాదని అందుకే మీరు అడిగిన కొన్నింటికి నేను అంగీకరించకపోవచ్చునన్నారు. నేను ఎప్పటికీ మీకు ఆ రకంగా సహకరించను కానీ పారదర్శక విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధికి సహకరించేందుకు నాకు అభ్యంతరం లేదన్నారు. జైపాల్ రెడ్డి చొరవతో హైదరాబాద్ నగరానికి మెట్రో వచ్చింది, పదేళ్లుగా మెట్రో విస్తరణ జరగలేదు, అలా జరిగి ఉంటే హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య కొంతైనా పరిష్కారమయ్యేదన్నారు. జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మల్టీ యూనిట్ ఉండే ట్రాన్స్పోర్టేషన్ ఉండాలన్నారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ చేయడానికి నేను శాయశక్తులా ప్రయత్నిస్తున్నా షామీర్ పెట్, మేడ్చల్ వరకు మెట్రో విస్తరణకు కృషి చేస్తున్నామన్నారు. మాటి మాటికి ఢిల్లీ వెళ్తున్నారని కొందరంటున్నారని ఢిల్లీలో ముఖ్యమంత్రికి బంగళా ఇచ్చింది నెలకు నాలుగురోజులు వెళ్లి కేంద్రంతో అనుమతులు తెచ్చుకోవడానికేనని దాన్ని నేను సద్వినియోగం చేసుకుంటున్నానన్నారు.26 వేల కోట్లు రుణాలను 35 ఏళ్లకు 7.5 శాతం వడ్డీకి రీ స్ట్రక్చర్ చేయించానన్నారు. అలా 2 లక్షల కోట్ల రుణాలకు రీ స్ట్రక్చర్ కోసం ప్రధానిని కోరుతున్నానని, ఇదినా ఒక్కడి కోసం చేస్తున్నది కాదు రాష్ట్ర ప్రయోజనాల కోసమే నా తాపత్రయమన్నారు. తెలంగాణకు మరిన్ని విమానాశ్రయాలు తెచ్చుకోవాల్సిన అవసరం లేదా మెట్రో, ఎయిర్ పోర్ట్, రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ అనుమతులు అడిగినా రాష్ట్ర ప్రయోజనాల కోసమేనన్నారు. వాటర్, రోడ్డు కనెక్టివిటీ లేకుండా ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎలా అభివృద్ధి అవుతుంది, హైదరాబాద్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్టు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'

నాటికి 'సుదర్శన చక్ర' పేరుతో ఒక అత్యాధునిక ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్టు ఎర్రకోట వేదికగా వెల్లడించారు. ఈ శక్తిమంతమైన సాంకేతిక రక్షణ కవచం దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు. శ్రీకృష్ణుడి ఆయుధమైన సుదర్శన చక్రం స్ఫూర్తితో ఈ మిషన్‌కు పేరు పెట్టినట్టు ప్రధాని తెలిపారు.

ఇది భారత రక్షణ వ్యూహంలో ఒక సాహసోపేతమైన మార్పుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా, వచ్చే పదేళ్లలో దేశానికి ఒక పటిష్ఠమైన సుదర్శన చక్ర కవచాన్ని నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. 2035 నాటికి ఈ జాతీయ భద్రతా కవచాన్ని విస్తరించి, బలోపేతం చేసి, ఆధునీకరిస్తాం.

ఇందుకోసం దేశం 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రారంభిస్తుంది" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మిషన్‌లో భాగంగా శత్రువుల దూకుడును అడ్డుకోవడమే కాకుండా, శక్తిమంతమైన ప్రతిదాడి చేసేందుకు వీలుగా కచ్చితమైన లక్ష్యాలను ఛేదించే వ్యవస్థ, అత్యాధునిక ఆయుధ సంపత్తిని సమకూర్చుకోనున్నట్టు ఆయన వివరించారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ ఈ జాతీయ భద్రతా కవచం కిందకు తీసుకువస్తామని తెలిపారు. గత పదేళ్లలో అభివృద్ధి చేసిన టెక్నాలజీతో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ల దాడులను భారత్ సమర్థవంతంగా నిలువరించిందని ప్రధాని గుర్తుచేశారు. యుద్ధ రంగంలో టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత సైనిక శక్తిని నిరంతరం మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

న్యాయమూర్తులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. తేనీటి విందులో గవర్నర్, ముఖ్యమంత్రి పరస్పరం పలకరించుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక బీజేపీ ఎంపీలు కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావును సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మరోవైపు.. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్క ప్రజాప్రతినిధి సైతం హాజరు కాలేదని తెలుస్తోంది.

# గౌనిపల్లి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పుట్టపర్తి,: ఓడిచెరువు మండలంలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు పి. విజయమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మాజీ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రియాజ్, మాజీ సర్పంచ్ రంగారెడ్డి నగదు బహుమతులు అందజేశారు. పాఠశాల చైర్మన్ రాజేష్, పూర్వ విద్యార్థి మల్లెల రమేష్ నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

## స్వాతంత్ర్యోద్యమ చరిత్రను భావితరాలకు
# అందించాలి: డాక్టర్ రాజేశం



అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్యధినోత్సవ అవస్యకతను భావితరాలకు వివరించాలని రాష్ట్ర క్షయ నియంత్రణ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ. రాజేశం అన్నారు. స్వాతంత్ర్యధినోత్సవ సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగిస్తు స్వాతంత్ర్యంతో మనకు సంక్రమించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటు మన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన నాడే రాష్ట్రం ప్రగతిబాటలో పయనిస్తుందని అన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తున్న దేశాలలో భారత్ ముందంజలో ఉందని, గత 79 సంవత్సరాలలో ఘనసీయమైన ప్రగతిని సాధించి విశ్వగురువుగా అవతరించిందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్.చల్లాదేవి, ఎపిడమాలజిస్ట్. డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్. నవీన్ కుమార్, డాక్టర్, దీప్తి, ఫారుక్, ప్రవీన్ కుమార్, రవికుమార్ సంతోజు, మహబుబ్ అలీ, యాసీన్, ఖాధర్, రాధిక, సంగం.సుధాకర్, ఏ.సుధాకర్, రవి, అనురాధ, నవనీత్, రియాన్, బాల్ రాజ్, శ్రీధర్, పురుశోత్తం, ముస్తాఫా, అక్బరీబేగం, జ్ఞానేశ్వరీ, రాణిబాయ్ తదితరులు పాల్గోన్నారు. ం

## అనంత: 25 కుటుంబాలను
# దత్తత తీసుకున్న ఎమ్మెల్యే కుమార్తె

అనంతపురం, : దగ్గుబాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి4 కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కుమార్తె అశ్రిత 25 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అశ్రితను ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ ఘనంగా సన్మానించి, ఆమె ఎంతో మందికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు.

# తిరుపతి ఇస్కాన్‌లో ఈసారి పాస్‌లు లేవు

తిరుపతి, : తిరుపతి ఇస్కాన్ దేవాలయంలో ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. 15న ఆదివాస పూజ, గోపూజతో పాటు 16న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉదయం 9 నుంచి రాత్రి 11.45 వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. పోలీసుల సూచనల మేరకు ఈ ఏడాది జన్మాష్టమి రోజున ప్రత్యేక పాసులు జారీ చేయడం లేదని, సర్వదర్శనం, దాతలు-ఇస్కాన్ సిబ్బంది, టీటీడీ- మీడియా, ప్రోటోకాల్ ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థికి అండగా
# మంత్రి నారా లోకేశ్

చిత్తూరు, : దివ్యాంగ విద్యార్థికి మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. తిరుపతికి చెందిన దాసారెడ్డి బ్రహ్మారెడ్డికి నీట్‌లో 1,174 ర్యాంక్ వచ్చింది. అయితే ఇంటర్ మెమోలో ఇంగ్లిష్ మినహాయింపు అని ఉంది. దాంతో సీటు రాదని తెలిసి మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. వెంటనే స్పందించిన ఆయన.. గతంలో జారీ చేసిన స్పెషల్ జీవోతో అతనికి ఇంగ్లిష్‌లో 35 కనీస మార్కులు కలుపుతూ మెమో ఇవ్వడంతో సీటు దక్కింది.

## పెద్దమండ్యం పాఠశాలలో
# ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

తంబళ్లపల్లి, : పెద్దమండ్యం జడ్పీహెచ్ హైస్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తుమ్మల సునీత, హెచ్ఎం భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ఉపకారాగారంలో
# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆళ్లగడ్డ, : క్షణికావేశంలో చేసే తప్పులు జీవితాలను కారాగారంలోకి నెట్టేస్తాయని ఆళ్లగడ్డ సబ్ జైల్ సూపరిండెంట్ శల్వంత్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆళ్లగడ్డ ఉపకారాగారంలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, ఖైదీలకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించి, స్వీట్లు పంచిపెట్టారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

## ఆస్పరిలో నారాయణ ప్రైమ్ స్కూల్ ఆధ్వర్యంలో
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆస్పరి, : ఆస్పరి మండల కేంద్రంలో నారాయణ ప్రైమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు నరేష్ ఆచారి విద్యార్థులకు దేశ విశిష్టతను వివరించారు. అనంతరం, భారీ జాతీయ జెండాతో స్కూల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ సేవలో అందరూ ముందుండాలని, కష్టపడి చదివితే ఫలితం తప్పక వస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గజపతినగరం డాక్టర్ సువర్ణకు
# మరోసారి ఉత్తమ డాక్టర్ అవార్డు

గజపతినగరం, : గజపతినగరంలోని భవ్య హెల్త్ సర్వీసెస్ లో వెటర్నరీ డాక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ తాళ్లపూడి సువర్ణ, వృత్తిలో అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విజయనగరంలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ డా. దామోదరావు చేతులమీదుగా ఆమె రెండోసారి ఉత్తమ డాక్టర్ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

# శ్రీకృష్ణుని లీలలు భక్తులకు జ్ఞానోపదేశం

## - కృష్ణంవందే జగద్గురుమ్.



సృష్టికర్త అయిన మహా విష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి ఎనిమిదవ అవతారగా శ్రీకృష్ణ పరమాత్ముడుగా జన్మించిన శుదినమే శ్రీకృష్ణాష్టమి. దీనినే జన్మాష్టమి అని కూడా పిలుస్తారు. ఈరోజు ఉపవాస దీక్షతో భక్తి శ్రద్దలతో కృష్ణుడిని పూజించి నైవేద్యంగా పాలు, పెరుగు, వెన్నను సమర్పించి ఉట్టిని కొట్టడం అనాధిగా వస్తున్న ఆచారం. ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరం శ్రావణ మాస బహుళ అష్టమి నాడు అర్ధరాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దేవకీ వసుదేవులకు అష్టమ(8వ) సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడు. శ్రీమహావిష్ణువు అవతారాల్లో శ్రీకృష్ణావతారం ఎంతో విశిష్టమైనది. అందుకే కృష్ణ పరమాత్ముడు ఆవిర్భవించిన దివ్య తిథినే కృష్ణాష్టమిగా జరుపుకుంటారు. కృష్ణాష్టమిని జన్మాష్టమి, గోకులాష్టమి అని కూడా పిలుస్తారు. ఈ పండుగ రోజున ఉదయాన్నే స్నానాదులు పూర్తి చేసి భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం, కురుక్షేత్రంలో సువర్ణ దానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. శ్రీ కృష్ణాష్టమి కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం. హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకతే వేరు. తల్లులకు బాలకృష్ణునిగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీలకు గోపికా వల్లభునిగా, పెద్దలకు గీతాకారునిగా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటాడు. అందుకే కృష్ణుని జన్మదినం అంటే మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంత ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. శ్రీకృష్ణునికి తులసి అంటే చాలా ఇష్టం. అందుకని పూజలో, ఆచమనం చేసే నీటిలో తులసి ఆకులు వేసుకుంటే ఎంతో ఉత్తమం ఆయన ప్రతిమను కూడా తులసిమాలతో అలంకరించుకోవడంతో సత్ఫలితాలు పొందవచ్చు. శ్రీకృష్ణునికి పొన్నచెట్టుతో ఎంతో అనుబంధం ఉంది. వీలైతే ఆ పొన్న పూలతో షోడశోపచారాలతో కృష్ణుడికి అర్చన చేసి శ్రీకృష్ణుడికి ఎంతో ఇష్టమైన అటుకులు, వెన్న, పాలు, పెరుగు, మీగడను నైవేద్యంగా సమర్పించడంతో ఉత్తమ ఫలితాలు ప్రాప్తిస్తాయి. అలాగే కృష్ణాష్టమి రోజున ప్రతి ఇంట బాలకృష్ణుని చిన్న చిన్న పాదాలు లోగిల్లలో వేసి కృష్ణుడు ఇంట్లోకి రావాలని భక్తులు కోరుకుంటారు. ఇంటి ముఖ ద్వారాలకు పచ్చని మావిడాకు తోరణాలు, వివిధ పూలతో తోరణాలతో అలంకరించుకుంటారు. కృష్ణుడి విగ్రహాన్ని తడి వస్త్రంతో శుభ్రం చేసి చందనం, కుంకుమ తిలకంతో అలంకరించి పూజా మందిరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసనంపై ఉంచి పూవులతో అక్షింతలు, ధూపదీపాలతో స్వామి వారిని భక్తి శ్రద్దలతో పూజించాలి. పూజాది క్రతువు పూర్తైన తర్వాత శ్రీకృష్ణ లీల ఘట్టాలను చదవాలని మన ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాదు, అయనలోని మంచి లక్షణాలని అలవర్చుకోవాలి. ప్రతి విషయంలోను స్వార్థం, ఈర్ష్య, అసూయలను కొంతైన విడనాడి మానవజన్మకు సార్ధకతని ఏర్పరచుకోవాలి. శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడు. ఆయన చేసిన అన్ని పనులలోను అర్థం పరమార్థం కనిపిస్తాయి. ధర్మ పరిరక్షణలో రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాడు. కాబట్టి కృష్ణాష్టమి రోజున కృష్ణుని అర్చిస్తే సకల పాపాలు పరిహారమవుతాయని, ధర్మార్థ కామ మోక్ష ప్రాప్తి కలుగుతాయని స్కాన్దపురాణం చెబుతుంది. ఈ రోజున బంగారంతో కాని, వెండితో కాని చంద్రబింబాన్ని తయారుచేసి వెండి, బంగారు పాత్రలలో దానిని ఉంచి పూజించి అర్ఘమిస్తే సకల కోరికలు తీరుతాయని భవిష్యోత్తర పురాణం ద్వారా తెలుస్తుంది. అంతే కాకుండా ఈ రోజున భీష్మాచార్యులను పూజిస్తే సకల పాపాలు తొలగుతాయని మహర్షులు ఉద్భోదించారు. సంతానం లేని వారు బాల కృష్ణుడిని సంతాన గోపాల మంత్రంతో పూజిస్తే సంతానం కలుగుతుందని విశ్వాసం. అదే విధంగా వివాహం కానివారు, వివాహ ప్రయత్నాలు చేస్తున్న వారు రుక్మిణి కళ్యాణం పారాయణం చేయడం వల్ల వారికి వివాహ యోగం కలుగుతుంది. అలాగే శ్రీకృష్ణున్ని స్మరిస్తూ గోవులను దానం చేస్తే ఆ భగవానుడి అనుగ్రహం, కృప కలుగుతాయని భక్తులు నమ్ముతారు. శ్రీకృష్ణుడు వెన్న కోసం ఉట్టిలోని కుండలను పగలగొట్టినట్టే కృష్ణాష్టమి నాడు భక్తులంతా ఒక చోటికి చేరి ఉట్టికొట్టడం అనాధిగా వస్తున్న సంప్రదాయం. ఈ ఉట్టి కొట్టే వేడుకను భక్తులు ఎంతో సంబరంగా జరుపుకోవడం విశేషం. "కృష్ణంవందే జగద్గురుమ్"



**శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలతో**
**సంతోజు రవికుమార్**
**బడంగ్ పేట్. రంగారెడ్డి(జిల్లా)**

# శ్రీ కృష్ణా జన్మాష్టమి





సృష్టి స్థితి కారుడైన శ్రీకృష్ణుడి జన్మ దినాన్ని "కృష్ణాష్టమి"గా వేడుక చేసుకుంటాం. శ్రావణ బహుళ అష్టమి రాత్రి రోహిణీ నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించాడు. కృష్ణాష్టమిని "గోకులాష్టమి", "అష్టమి రోహిణి", "శ్రీకృష్ణ జన్మాష్టమి", "శ్రీకృష్ణ జయంతి", "శ్రీ జయంతి", "సాతం ఆతం", "జన్మాష్టమి" - ఇలా రకరకాలుగా వ్యవహరిస్తారు.శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున కృష్ణుడు ఇంట్లోకి రావాలని ఆశిస్తూ వాకిట్లో బియ్యప్పిండి లేదా ముగ్గుతో బాల గోపాలుడి పాదాలను తీర్చిదిద్దడంతో పండుగ వాతావరణం మొదలవుతుంది. ద్వారాలకు మావిడాకులు, వివిధ పూవులతో తోరణాలు కట్టి, కృష్ణుని విగ్రహాన్ని తడి వస్త్రంతో శుభ్రపరచి, చందనం, కుంకుమలతో తిలకం దిద్దుతారు. కృష్ణుని విగ్రహాన్ని, పూజా మందిరాన్ని పూవులతో అలంకరిస్తారు. అక్షింతలు, ధూపదీపాలతో పూజిస్తారు.

పాయసం, వడపప్పు, చక్రపొంగలి లాంటి ప్రసాదాలతో బాటు శొంఠి, బెల్లంతో చేసిన పానకం, వెన్న, మీగడ, పాలు నైవేద్యంగా పెడతారు. ముఖ్యంగా అటుకులను తప్పనిసరిగా సమర్పిస్తారు. కృష్ణుడికి కుచేలుడు ప్రేమగా అటుకులను ఇచ్చాడు. ఆ అటుకులు తీసుకుని. కుచేలునికి సర్వం ప్రసాదించాడు గనుక, ఈ పర్వదినాన బెల్లం కలిపిన అటుకులను పూజలో తప్పకుండా ఉంచుతారు.శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని, అష్టమి నాడు ఉపవాసం ఉండి, నవమి ఘడియల్లో పారణతో ముగిస్తారు. ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవాలి.

**మమాఖిల పాప ప్రశమనపూర్వక సర్వాభీష్ట సిద్ధయే**
**'శ్రీ జన్మాష్టమీ వ్రతమహం కరిష్యే**

అనే మంత్రాన్ని స్మరిస్తూ పూజ చేసుకోవాలి. శ్రీకృష్ణ జన్మాష్టమి నాడు వీధుల్లో ఉట్లు కట్టి ఆడే ఆట రక్తి కడుతుంది. ఆ ఉట్టిని పైకీ, కిందికీ లాగుతూ ఉంటారు. ఒక్కొక్కరూ పోటీ పడుతూ ఉట్టిని కొట్టేందుకు ప్రయత్నిస్తారు.

### శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కృష్ణ లీలల్ని స్మరించుకుందాం.

ద్రౌపది, తనకు వస్త్రాపహరణం జరుగుతున్నప్పుడు తన భర్తలను సాయం అర్థించలేదు. మరెవర్నీ ప్రాధేయపడలేదు. "కృష్ణా.. నన్ను నువ్వే కాపాడాలి" అంటూ శ్రీకృష్ణుని వేడుకుంది. తనను నమ్మి, శరణు వేడినవారిని దైవం ఎన్నడూ విడిచిపెట్టదు. కృష్ణుడు అందించిన దివ్య వస్త్రంతో ద్రౌపది అవమానం నుండి బయటపడింది.

### కాళియ నాగుపాము యమునా నదిలో నివాసం

ఏర్పరచుకుంది. ఆ పాము చిందించే విషంతో యమునా జలం కలుషితం అయింది. అంతేనా.. ఆ విషపు వేడికి నీలు మరుగుతూ, నదిపై ఎగిరే పక్షులకు కూడా హాని చేస్తోంది. ఆ వేడి సేగాలకు తట్టుకోలేక పక్షులు, నదిలో పడి చనిపోసాగాయి. ఇది చూసిన బాల కృష్ణుని మనసు ఆర్ద్రమైంది.దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ దైవ లక్షణం కదా! యమునా జలాలకు కాలుష్యం నుండి విముక్తి ప్రసాదించాలని, కాళీయుని కోరల్లోంచి వెలువడుతోన్న విషం నుండి పశుపక్ష్యాదులను కాపాడాలని, యమునా జలాన్ని తిరిగి మంచినీటిగా మార్చాలని అనుకున్నాడు. వెంటనే శ్రీకృష్ణుడు యమునా నదిలో దూకాడు.కాళీయ సర్పం కృష్ణుని చూసింది. తనకు అపకారం తలపెట్టిన బాలకుడు ఎవరు అని ఆశ్చర్యపోయింది. తక్షణం బుద్ధి చెప్పాలని, తన పొడవాటి శరీరంతో కృష్ణుని చుట్టేసింది.ఒడ్డున ఉన్నగోప బాలికలు, యశోదమ్మ అందరూ కంగారుపడ్డారు. భయాందోళనలకు లోనయ్యారు. దాంతో కృష్ణుడు నవ్వుతూ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు.శ్రీకృష్ణుని ఆకృతి పెరగడంతో కాళీయ సర్పం పట్టు విడిపోయి, కోపంతో బుసలు కొట్టింది. ఇక కృష్ణుడు కాళీయుని నూరు పడగలపై నృత్యం చేశాడు. శ్రీకృష్ణుడు ఒక్కో పడగమీదికి లంఘిస్తూ కాళియ మర్దనం చేస్తోంటే కాళీయుడు తగ్గిపోయాడు. పడగలు దెబ్బతిన్నాయి. రక్తం ధారలు కట్టింది. కాళీయుడు పశ్చాత్తాపానికి లోనయ్యాడు. శ్రీకృష్ణుని శరణు వేడాడు. కాళీయుని భార్యలు కూడా కృష్ణుని పాదాలపై పడి, కాళీయుని క్షమించమని కోరాయి. కృష్ణుడు దయ తలచాడు.. కాళీయుని వెంటనే యమునానది వదిలి వెళ్ళి, రమణక ద్వీపానికి వెళ్ళమన్నాడు. కాళీయుడు కుటుంబ సమేతంగా యమున వదిలి వెళ్లడంతో యమునాజలం పవిత్రమైంది. అందరూ ఆనందించారు.

**కృష్ణ లీలలకు అంతేముంది.? ఎవరైనా, ఎన్నయినా తలచుకోవచ్చు.**
**మేడ్చల్ ప్రతినిధి "చిన్న"**
**"ప్రజా ప్రశ్న "ప్రత్యేక కథనం**
**కృష్ణాష్టమి సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు.**

## ఆకట్టుకుంటున్న స్వాతంత్ర్య
# సమరయోధుల చిత్రాలు

నంద్యాల, : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ ఒక కోడి గుడ్డుపై 150 మంది స్వాతంత్ర్య సమరయోధుల సూక్ష్మ చిత్రాలను వాటర్ కలర్, మైక్రో బ్రష్ ఉపయోగించి కేవలం 3 గంటల సమయంలో చిత్రించి అందరినీ ఆశ్చర్యపరిచారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారికి చిత్ర నివాళులు అర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ అద్భుతమైన చిత్రం అందరినీ ఆకట్టుకుంది.

## హుకుంపేటలో ఘనంగా
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అరకులోయ, : అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని శోభకోట గ్రామ పంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దల సమక్షంలో విద్యార్థులకు ప్రసంగించి, ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## విశాఖపట్నం పోర్టులో
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, : విశాఖపట్నం పోర్టు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం అక్కయ్యపాలెం పోర్టు గోల్డెన్ జూబ్లీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ గౌరవ వందనం స్వీకరించారు. నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు పోర్టు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## అమలాపురంలో ఘనంగా
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాయకరావుపేట, : నక్కపల్లి మండలం అమలాపురం గ్రామంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సచివాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ పెదపూడి శంకర్రావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఉపసర్పంచ్ గబ్బర్ సింగ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తర్వాతే ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, పాఠశాల చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నాచారం (ప్రశ్న న్యూస్) ఎర్రగుంట మహిళా మండలి భవనములో ఎర్రగుంట బస్తి మహిళలు ఉత్సాహంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బి చెన్నమ్మ కె లింగమ్మ ఏ భారతమ్మ లీలావతి కే ఇంద్ర సునీత నిర్మల మౌనిక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తార్నాక(ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తార్నాక నారాయణ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, ఏజిఏం బాలపరమేశ్వరావు పాల్గొనిమన జాతీయ జెండాను ఎగుర వేసి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగా మనం ఈ స్వేచ్ఛను పొందామని తెలిపారు. వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదన్నారు. ఈ స్వాతంత్ర్యం మనకు ఎంతో విలువైనది. ఈ భారతదేశాన్ని కాపాడుకోవడం మనందరిబాధ్యత అని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను, స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణను ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు ఈ భారతదేశాన్ని అభివృద్ధి దిశలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్కోఆర్డినేటర్ ఆజాద్, ఈ చాంప్స్ కో- ఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ కిడ్జ్ కో- ఆర్డినేటర్ నూర్ గారు, హైస్కూల్, సురేష్, ఈ చాంప్స్ సరిత, ఈ -కిడ్జ్ షాహీన్, ఏఓ మహేందర్. పి ఈ టి నరేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న పెద్దపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగిటి రాజేశ్వర్



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** విధినిర్వహణలో భాగంగా విశేషమైన సేవలందించినందుకుగాను జంగిటి రాజేశ్వర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ పెద్దపల్లి, ఉత్తమ అధికారి అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కొతువాల్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ చేతుల మీదుగా జంగిటి రాజేశ్వర్ ఉత్తమ అధికారి అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేసిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, మున్నా రాయల్,సుందరరామిరెడ్డి,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి కంఠా ఉదయకుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య,డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్, సాగిర బి,ఫజల్,ఆర్కార్డ్ శంకర్,ఆర్కార్డ్ ముత్తు,కోళ్లూరు హరినాయుడు, కంచి గురవయ్య, ఆరిఫ్ వయ్యాల మనోహర్ రెడ్డి, లీలా కుమార్, ఆశా కిరణ్, పెరుమాళ్ చౌదరి మొగరాల గణేష్ నారాయణ యుగంధర్ రెడ్డి, టైలర్ శ్రీను,ఆర్ట్ మణి అప్పిని సుధాకర్,ఆర్కార్డ్ హేమంత్,ఆర్కార్డ్ కార్తీక్, జీవీకే రెడ్డి, జొన్నలగడ్డ రవి, యాకూబ్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను మరవద్దు: దండు సంతోష్

**- నేటి యువత రేపటి యువతరానికి ఆదర్శం కావాలి**

**- మహనీయులు చూపిన బాటలో మనం నడవాలి**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను మరువద్దని మనమందరం సంతోషంగా స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని అలాంటి మహానుభావులను ఎప్పటికీ మరువద్దని నేటి యువత చెడుదారులలో ప్రయాణించకుండా రేపటి యువతరానికి మనం ఆదర్శం కావాలని, త్యాగమూర్తులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని ఆ మహానుభావుల ఆశయాల స్ఫూర్తితో పోరాడాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ పాషా, జంగయ్య, వైస్ ప్రెసిడెంట్ పాశం బాలరాజ్, కోశాధికారి శ్రీనివాస్ , సంయుక్త కార్యదర్శి వంశీ,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు జలీల్ పాషా, జంగారెడ్డి, బ్రహ్మం, పర్యాద రాజు, పెంటయ్య, ఐలయ్య, వంశీ, రాజమల్లు, చెంచులు, వెంకటేష్, నరేష్ యాదవ్, గురు రమణ, మల్లేష్, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోడు రాగా మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి అదే బస్సులలో ర్యాలీగా నవాబ్ పేట వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మద్రాస్ బస్టాండ్, వి ఆర్ సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల మీదుగా కొనసాగిన ర్యాలీలో దారిపొడుగున ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు హర్షద్వానాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## తెరుచుకోని కార్యాలయం: ఎగరని జెండా



**ఓజిలి( ప్రశ్న న్యూస్ )** దేశమంతటా 72 వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా చేసుకున్నారు. ఓజిలి మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కాని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు జెండా ఎగురవేయకపోవటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండా ఎగరవేయలేకపోవడం, కనీసం తలుపు కూడా తెరవకపోవడం అవమానించినట్లే అని పలువురు నాయకులు, పౌరులు భావిస్తున్నారు. భారతదేశం గర్వించే విధంగా స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న ఈ పండగ రోజు వ్యవసాయ శాఖ కార్యాలయం కనీసం తలుపు కూడా తీయకపోవడం, పరిసరాలు శుభ్రపరచుకోకపోవడం శోచనీయమని అనుకుంటున్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేయకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేసే అధికారులు ఆవరణ లో చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉండడం కొసమెరుపు.వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యాలయాల ముందు 79వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయలేదు.ప్రతి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రభుత్వం ఆదేశించినా అధికారులు పట్టించుకోవడం లేదు.అధికారుల జాతీయ భావం ఇదేనా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారి ని ఫోన్లో వివరణ పోరడానికి సంప్రదించగా స్పందించలేదు.జాతీయ జెండా ఎగరవేయని కార్యాలయం అధికారులపై ఉన్నతాధికారుల తీరు ఎలా ఉంటదో చూడాలి.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కృషి

**- మంత్రి పొంగూరు నారాయణ**

**- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లను తయారు చేశామని, దీనికనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు లిరాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలి తెలియజేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగరవేశారు. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, జెడ్పి ఛైర్ పర్సన్ అనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, రాష్ట్ర కాలుష్య కాలుష్య నియంత్రణ మండి ఛైర్మన్ పి.కృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఓబులేసు నందన్, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, పావని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## తిరునగరి తృష్ణ కు డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం సేవా రత్న జాతీయ అవార్డు ప్రదానం

**- 79వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా తిరునగరి తృష్ణకు కళా భారతి సిటీ కల్చరల్ సెంటర్ హైదరాబాద్ లో ఘన సన్మానం**

**- అతి చిన్న వయసు లో విమెన్ ఇంట్రెప్రేనేర్ గా కె. ఎల్. యూనివర్సిటీ బి. సి. ఎ. ఫైనల్ ఇయర్ విద్యార్థిని తిరునగరి తృష్ణ**




**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తిరునగరి తృష్ణ కె ఎల్ యూనివర్సిటీ అజీజ్ నగర్ లో బి సి ఏ ఫైనల్ ఇయర్ చదువుతూ ఒక గొప్ప ఆవిష్కరణ చేసింది. అదే ఓహో 369 హెల్త్ కార్డ్ తృష్ణ కని పెట్టిన హెల్త్ కార్డ్ నేటి సమాజం లో ముఖ్యంగా యువత ప్రాణాలను కాపాడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.ప్రస్తుతం నిత్యం మన కళ్ళముందు జరిగే ప్రమాదాలు మెడికల్ ఎర్రర్ డెత్ లు, ఆకస్మిక గుండె నొప్పి వచ్చినప్పుడు సకాలంలో వైద్యం అందడం లో ఆలస్యం జరిగి ప్రతి సంవత్సరం లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందుకు కారణం ఒక్కటే ఆలస్యం నిర్లక్ష్యం నిజం చెప్పాలంటే ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రదేశానికి అంబులెన్సు రావడానికి కనీసం 20 నుండి 30 నిముషాలు పడుతుంది. అంబులెన్సు లో దగ్గరలోని హాస్పిటల్ కి చేరడానికి 20 నిముషాలు పడుతుంది. బ్లడ్ గ్రూప్ తెలుసుకోడానికి 15 నిముషాలు పడుతుంది. తరువాత మెడికల్ ట్రీట్మెంట్ కోసం మెడికల్ రియాక్షన్స్ తెలుసుకోడానికి కనీసం రెండు గంటలు పడుతుంది. పెషేంట్ కి పూర్తి ట్రీట్మెంట్ అందడానికి 3 నుండి 4 గంటల సమయం పడుతుంది. అంత సేపు పేషంట్ బ్రతకడం కేవలం దైవాధీనం మాత్రమే.కాని ఇప్పుడు తిరునగరి తృష్ణ ఆవిష్కరించిన ఓహో 369 హెల్త్ కార్డ్ పెషేంట్ దగ్గర ఉంటే అందులో సదరు వ్యక్తి హెల్త్ డేటా ం బ్లడ్ గ్రూప్ ం మెడికల్ ప్రాబ్లమ్స్ ం మెడిసిన్ రియాక్షన్స్ ఒక్క క్లిక్ తో మెడికల్ స్కాన్ చేసి కేవలం 45 నిమిషాలలో ప్రాణాలను కాపాడవచ్చు మెడికల్ ఎర్రర్ డెత్స్ ఇన్ ఇండియా ఎవెరీ ఇయర్ అని గూగుల్ సెర్చ్ చేస్తే 50.20 మిలియన్ యాభై లక్షల ఇరవై వేలు మరణాలు హార్వార్డ్ యూనివర్సిటీ నివేదికలుఇక ఆక్సిడెంట్ మరణాలు లెక్కకి మించి జరుగుతున్నాయి, ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ అప్రూవ్డ్ బై నీతి అయోగ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ డాక్టర్ కె. చక్రవర్తి మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా తిరునగరి తృష్ణ ని సత్కరించడం మేము గౌరవం గా భావిస్తున్నాము అన్నారు. ఇంత చిన్న వయసు లో ఓహో 369 లైఫ్ సేఫ్టీ కార్డ్ ని సృష్టించిన తిరునగరి తృష్ణ అభివృద్ధికి, నైపుణ్యానికి ఇది ఒక చక్కని గుర్తింపు అన్నారు. నేటి యువతే రేపటి శాస్త్రవేత్తలు భవిష్యత్ తరాలకి వెలుగు రేఖలు. ప్రతి విద్యా సంస్థ లో తృష్ణ లాంటి విద్యార్థులకు వారి వారి తల్లి దండ్రులు, కాలేజీ యాజమాన్యం ప్రోత్సహం చూపించాలి అప్పుడే దేశ పురోగతి జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.

## మేనేని రాజనర్సింగరావుకు తూడి లచ్చన్న పరామర్శ..! ప్రగాఢ సంతాపం..!!



**కొడిమ్యాల (ప్రశ్న న్యూస్)** కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు మాతృమూర్తి ఇటీవల హత్యకు గురై స్వర్గస్థులైన నేపథ్యంలో శుక్రవారం ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న వారి నాచుపల్లి లోని నివాసానికి వెళ్లి,మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులర్పించి, రాజ నర్సింగరావు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ పరామర్శలో వారి వెంట టీఎల్ యువసేన సభ్యులు, తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ జిల్లాలో రెపరెపలాడిన జాతీయ జెండా







**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ మూడు మున్సిపాలిటీలతో పాటు పాత మున్సిపాలిటీలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతల పల్లి మున్సిపాలిటీలో ఉత్సాహంగా పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా మున్సిపల్ చైర్మన్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కొత్త మున్సిపాలిటీలుగా ఏర్పడ్డాక వచ్చిన మొదటి పండుగ సందర్భంగా ఆ మున్సిపాలిటీలో పంద్రాగస్టు సందడి నెలకొంది. ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో సైతం మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో కమిషనర్ స్వామి నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నేతలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

### అపారల్ పార్కు వద్ద..

గుండ్ల పోచంపల్లి పరిధిలోని అపారల్ ఎక్స్పోర్ట్ పార్క్ వద్ద ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు కావేరి శేఖర్ ముదిరాజ్ ఎగరవేసి స్వాతంత్రోద్యమంలో జీవితాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు.జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకోని సమాజ సేవకు తమవంతు పాత్ర నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుల్లపోచంపల్లి మున్సిపాలిటీ ఓబీసీ సెల్ చైర్మన్ బట్టికాడి విజయకుమార్ ముదిరాజ్ ఐ ఎన్ టి యు సి నాయకులు నాగెల్లి మహిపాల్ రెడ్డి పాండు కార్మికులు పాల్గొన్నారు.

### గుండ్ల పోచంపల్లి పాఠశాలలో..

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 79వ పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అవార్డు మాజీ కౌన్సిలర్ అమరం హేమంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్)** బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా, సీఐ నర్సింహా రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులకు, త్యాగమూర్తులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. వేడుకల్లో భాగంగా, సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ,మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగఫలం వల్లే నేడు మనం ఈ సంబరాలను జరుపుకుంటున్నామని ప్రపంచంలోనే మన దేశం అన్ని విధాలుగా ఉన్నతమైనది అని నిరూపించే దిశగా మనం అడుగులు వేయాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి దేశాన్ని, చట్టాన్ని, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి అని పిలుపునిచ్చారు.దేశ ద్రోహులకు, అరాచక శక్తులకు, తప్పుడు పనులు చేసే వారికి పోలీసులు సింహ స్వప్నంలా ఉండాలని ఆయన ఉద్బోధించారు. ప్రజలందరూ ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని కోరుతూ, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీపీ నరేష్ రెడ్డికి ఇండియన పోలీస్ మెడల్



**కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్)** సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారతప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, శాంతిభద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్కు ఎంపికచేసింది. అయన గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఆయన 1991 బ్యాచ్ కి చెందినవారు. ఖమ్మం జిల్లా లోని కూనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా మొదటి పోస్టింగ్ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. 2017 లో పదోన్నతిపై డీఎస్పీగా విధులు నిర్వహించారు. 1999 లో సేవ పతకం, 2013 లో ఉత్తమ సేవా పతకంతో పాటు 2020 లో మహోన్నత సేవ పతకాన్ని అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ కు వచ్చారు. బాలానగర్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాటినుంచి శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ. అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనపై మరింత బాధ్యతపెరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉన్నతా అధికారుల ఆదేశాలు, సూచనలతో శాంతిభద్రతలనుకాపాడేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. అవార్డురావడంపై బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,వివేకానంద విగ్రహం వద్ద ఆటో స్టాండ్,ఆర్టీసీ కాలనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు,పరాయి దేశపు పాలనలో బానిస సంకెళ్ల నుంచి విముక్తి కొరకై,వీరోచితమైన పోరాటాలతో సాధించిన స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలని పేర్కొన్నారు%ఔ%స్వేచ్ఛను ప్రసాదించిన అనేక మంది స్వాతంత్ర సమరయోధుల త్యాగం చిరస్మరణీయం అని అన్నారుఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పి ఎ సి ఎస్ డైరెక్టర్ మెట్టు వెంకట్ రామ్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురంసత్యనారామణ,మేడ్చల్ జిల్లా ఓ బిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ కౌడే మహేష్ కురుమ,నారెడ్డి రవీందర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ జిల్లా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కంచనపల్లి చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పతాక ఆవిష్కరణ చేసిన మేడిపల్లి డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్

### - జగిత్యాల రూరల్ తహసీల్దార్ అరుణ్ కుమార్, గిరిదవర్ చిట్యాల భూమయ్య, కొడిమ్యాల తహసీల్దార్ కిరణ్ కుమార్




**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్ ఇట్టి కార్యక్రమము లో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య,జగిత్యాల రూరల్ మండలం తహసీల్దార్ అరుణ్ కుమార్, కోడీమ్యాల తహసీల్దార్ మండలోజు కిరణ్ కుమార్, రాష్ట్ర సభ్యులు రాజేంద్రప్రసాద్, ఆర్గనైజేషన్ కార్యదర్శి రాజేందర్ రావు, అసోసియేట్ అధ్యక్షులు కట్ట విష్ణు, దూస రాజశేఖర్ , ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, ట్రెజరర్ నరేందర్ , పి.వినయ్, సంఘ సభ్యులు గంగారాం, కట్ట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి దేవాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పరిపాలన భవనం వద్ద దేవస్థానం కార్యనిర్వహణధికారిద టి.బాపిరెడ్డి చే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనైనది.సదరు కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారితో పాటు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, మోహన్, ఏ ఈ ఓ హేమమాలిని, ఏ ఈ ఓ శ్రీనివాసరెడ్డి, డి ఈ రవి, పర్యవేక్షకులు, శ్రీహరి, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, ఎస్ పి ఎఫ్ సిబ్బంది, అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తిలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. రెవిన్యూ శాఖలో ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంసా పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. 2047 స్వర్ణాంధ్ర, స్వర్ణ శ్రీ కాళహస్తి లక్ష్యాలకు అనుగుణంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకెళుతున్నామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక పర్యాటక ఎలక్ట్రానిక్ నాలెడ్జ్ హబ్ గా బహుముఖ అభివృద్ధి చెందుతుందని ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాలు, భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ఎమ్మెల్యే పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. రెవెన్యూ శాఖలో ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంస పత్రాలు ను ఎమ్మెల్యే అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం రాష్ట్రం అత్యున్నత పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వర్ణ శ్రీ కాళహస్తి లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో సాగుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాలలో హాస్టల్లో మార్పులు తెచ్చామని, గ్రామాల్లో స్వచ్ఛమైన పా, తాగునీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణ శ్రీకాళహస్తి లక్ష్యంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక పర్యాటక ఎలక్ట్రానిక్ నాలెడ్జ్ హబ్ గా బహుముఖ అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు జనార్ధన్ రాజు, టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, ముని రాజా నాయుడు, చలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగురవేసిన కొత్తగూడెం క్లబ్ అధ్యక్షులు ఆర్డీఓ డి మధు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం క్లబ్ లొ క్లబ్ అధ్యక్షులు, రెవెన్యూ డివిజనల్ అధికారి డి మధు జాతీయ పతాకావిష్కరణ చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోనేరు ట్రస్ట్ అధినేత కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణచందర్రావు, మాజీ కార్యదర్శి డాక్టర్ వి రమేష్ బాబు, క్లబ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ విజయ్ కుమార్, మేక సురేష్ బాబు, పలివెల సాంబశివరావు, మొర్రిశెట్టి మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్లబ్ సభ్యులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), లక్కినేని సత్యనారాయణ, మేనేజర్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెలు నిండా ఆత్మవిశ్వాసం.. చేతినిండా మూడు రంగుల జెండా

### - ప్రతి ఒక్క పౌరుడి మదిలో మెదులుతున్న స్వతంత్ర దినోత్సవ సంబరాలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు కార్యాలయాలపై మూడు రంగుల జెండాను అత్యంత గౌరవంతో ఎగురవేసి ఆనాటి స్వతంత్ర ఉద్యమం రోజులను గుర్తు చేసుకుంటూ భారత్ మాతాకీ జై, జై జవాన్, జై కిసాన్, అంటూ వీధి వీధిన వెళ్తూ ఆయా వ్యక్తులు సూచించి ఏర్పాటు చేసిన గద్దె



లపై మూడు రంగుల జెండాలను ఆవిష్కరించి పండగ సంబరాలు జరుపుకున్నారు ప్రత్యేకంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ర్యాలీ ప్రతి ఒక్కరి కన్నుల విందుగా కనిపించింది ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల మిన్న అని నిరూపిస్తున్న ఆ ఉపాధ్యాయులకు ధర్పల్లి పౌరులందరూ తలవంచి వందనం చేశారు వ్యవసాయదారుల సైతం వారి సంఘాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు, ధర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కళ్యాణి పోలీస్ స్టేషన్ పై జాతీయ జెండాను ఆవిష్కరించారు.విలేజ్ కమిటీ అధ్యక్షులు కొమిరే గంగాధర్, కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజు, బిజెపి అధ్యక్షుడు జిర్ర మహిపాల్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు రామడుగు మహిపాల్ యాదవ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి జాతీయ జెండాను గ్రామపంచాయతీ వద్ద ఆవిష్కరించారు, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ తన కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు, ఐకెపి కార్యాలయం వద్ద చిన్నయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఎంపీడీవో కార్యాలయం వద్ద లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు, ధర్పల్లి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో శాంత జాతీయ జెండాను ఆవిష్కరించారు ఆమె మాట్లాడుతూ జాతీయ జెండాకు అందరం గౌరవ వందనం చేయాలి అలాంటిది ఎమ్మార్వో కార్యాలయం వద్దకు పోలీసులు రాకపోవడం చాలా బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఒక్క సమస్య ఇలా ఉంటే మండల మొత్తం ఆనందోత్సవాల మధ్య జాతీయ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జరుపుకున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న అదనపు ఎస్పీ డి. చంద్రయ్య



**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** జిల్లా అదనపు ఎస్పీ డి. చంద్రయ్యకి, భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ కి ఎంపిక చేయగా, గోల్కొండ ఖిలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్‌ను అందుకున్నారు. ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న డి.చంద్రయ్యని ఎస్పీ మహేష్ బి.గితే అభినందించారు.ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన డి. చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్.ఐ గా పోలీస్ శాఖలో చేరి శిక్షణ అనంతరం ఎస్.ఐ తొలిసారిగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ వరంగల్ లో భాధ్యతలు చేపట్టి, వరంగల్ లో పలు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు.అనంతరం 2007 సంవత్సరంలో ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించి ఇన్స్పెక్టర్ గా వరంగల్, ఆదిలాబాద్,ఖమ్మం జిల్లాలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పని చేసారు. 2017 సంవత్సరం లో డిఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించి రామగుండం కమిషనరేట్ లో క్రైమ్ ఏ సి పి గా, హన్మకొండ, సైబరాబాద్ లలో ఏసీపీ క్యాడర్ లో ముఖ్య బ్యాధ్యతలుఅందించారు.అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ కళాశాలలో పని చేసారు. అదే సమయంలో 2021 సంవత్సరంలో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి జిల్లాలో విధులు నిరహిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవ పథకం, ఉత్తమ సేవ పథకాలతో అందించడం జరిగింది. అదేవిధంగా మహోన్నత సేవ పథకం కూడా అందుకోవడం జరిగింది. 34 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ కి గణతంత్ర వేడుకలను పురస్కరించుకోని ఎంపిక చేసింది.

## నిబంధనల ప్రకారం కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ

### : జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి వి. శ్రీధర్

**- జిల్లా కలెక్టర్ పట్ల అసభ్యకరంగా వాట్సాప్ మెసెజ్ చేసే వారి పై కఠిన చర్యలు**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిబంధనలో ప్రకారం జాతీయ పతాకావిష్కరణ చేశారని ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి వి. శ్రీధర్ తెలిపారు. షూ వేసుకుని జాతీయ జెండా ఆవిష్కరించడం వల్ల జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ అవమానిస్తున్నట్లు ఆరోపిస్తూ, కలెక్టర్ పట్ల అమర్యాదగా అసభ్య పదజాలంతో తంగళ్ళపల్లి వార్తలు, ముచ్చర్ల స్నేహితులు, తదితర ముదలగు వాట్సప్ గ్రూప్ లలో తప్పుడు సందేశం పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , పోలీసు కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 ప్రకారం జాతీయ పతాకావిష్కరణ చేసే సమయంలో వేసుకోవడం నిషేధమని ప్రత్యేకంగా ఎక్కడ రాయలేదని, ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు న్యాయమూర్తులు అందరూ ప్రోటోకాల్ ప్రకారం జెండా వందనం చేస్తారని, కావాలని రాజకీయ దురుద్దేశంతో కొంతమంది జిల్లాలో జిల్లా కలెక్టర్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. చట్టబద్ధ నిబంధన కాదని తెలిపారు. కలెక్టర్ పట్ల తప్పుడు ఆరోపణలు చేస్తూ, అసభ్యంగా మెసేజ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని డి.పి.ఆర్.ఓ ఈ ప్రకటనలో హెచ్చరించారు.

## శేర్లింగంపల్లి నియోజకవర్గ

## దూబే కాలనీలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు



**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని దూబే కాలనీలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్ట రెడ్డి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటస్వామి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు అనిల్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం మనకు కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం కోసం పోరాడిన అనేకమంది త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకునే రోజు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఆయనతో పాటు కాలనీ వాసులు దేశభక్తి నినాదాలు గర్జిస్తూ జాతీయ పతాకానికి వందనం చేశారు. కార్యక్రమంలో రాయల ప్రవీణ్ కుమార్, పిల్లి యాదగిరి, మల్లికార్జున చారి, పోలీస్ హనుమాన్ గౌడ్, అజీమ్, అప్సర్, అంజయ్య ముదిరాజ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం పిల్లలకు స్వీట్లు పంచిపెట్టి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది.

## బోయినిపల్లి మండలాభివృద్ధికి జయశీల చేస్తున్న కృషి అభినందనీయం

**- రాష్ట్ర విప్ : ఆది శ్రీనివాస్**

**- ప్రశంసా పత్రంఅందుకున్న ఎంపీడీఓ : జయశీల**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రతీ ఏడాది గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విశిష్ట సేవలు అందించిన అధికారులను గుర్తించి,ప్రోత్సహించే క్రమంలో ఉత్తమ సేవా పథకాలు, ప్రశంసా పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది. ఈ నేపథ్యంలో, శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా బోయినిపల్లి ఎంపీడీఓ భీమా జయశీల ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ %-% "జయశీల బోయినిపల్లి మండలంలో ప్రజలకు అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాల్లో చూపుతున్న కృషి అభినందనీయం. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, అభివృద్ధి పనుల వేగవంతతలోనూ ఆమె పాత్ర అభినందనీయం" అని ప్రశంసించారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురు ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది ఎంపీడీఓ కు అభినందనలు తెలియజేశారు.

# బుక్క పెద్ద పంతులమ్మ విద్యా సేవలకు దక్కిన గౌరవం

- వరలక్ష్మీ,రంగమ్మ ల స్మారకార్థంగా బీరువా వితరణ
- చరిత్ర కు సాక్ష్యం "రంగమ్మ బడి"
- రంగమ్మ బడి జ్ఞాపకాలతో స్వాతంత్ర్య వేడుకలు









**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధి, గీతామందిరం పక్కన స్వాతంత్ర్యానికి పూర్వం (1945) లో స్థాపించబడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జీపీఎస్ - గర్ల్స్ ప్రైమరీ స్కూల్) అప్పట్లో "రంగమ్మ బడి"గా ప్రసిద్ధి పొందింది. 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు విద్యనందించిన ఈ పాఠశాల నేడు "ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల"గా కాలక్రమేణా అభివృద్ధి చెందింది. 1956 నుండి 1983 వరకు ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పట్టణానికి చెందిన కామారపు వరలక్ష్మీ (బుక్క పెద్ద పంతులమ్మ) సేవలు అందించారు. ఆమె స్ఫూర్తితో ఆమె తనయురాలు కామారవు జయశ్రీ ఉన్నత విద్యను అభ్యసించి, అదే పాఠశాలలో రెండు పర్యాయాలలో 19 సంవత్సరాలు ఉపాధ్యాయ( స్కూల్ అసిస్టెంట్ -సోషల్) వృత్తిలో కొనసాగి ఇటీవలే ఉద్యోగ విరమణ చేశారు.శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, బుక్క పెద్ద పంతులమ్మ జ్ఞాపకార్థం పాఠశాలకు బీరువా అందించారు. ఆ కాలంలో పాఠశాలలో అటెండర్‌గా పని చేసి, రంగమ్మ బడికి పేరు తెచ్చిన రంగమ్మ కుటుంబానికి చెందిన ముని మనుమడు వొడ్యాల వేణుతో పాటు,వరలక్ష్మీ కుమారుడు మురళి,మనుమడు రాంప్రసాద్ లతో పాటుగా మరికొందరిని పట్టు శాలువాలతో సన్మానించి, మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం తెలుగు ఉపాధ్యాయులు నమిలికొండ జయంత్ శర్మ జయశ్రీ కార్యాచరణను కొనియాడుతూ జయశ్రీ పేరున కవిత ను రాసి, ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.అలాగే ప్రధానోపాధ్యాయులు బన్నాజీ,తదితర ఉపాధ్యాయులు సైతం సన్మానించారు.ఈ నేపథ్యంలో పలువురు పట్టణ ప్రజలు బుక్క పెద్ద పంతులమ్మ విద్యా సేవలకు అరుదైన గౌరవం దక్కిందని హర్షం వ్యక్తం చేసి, కామారపు జయశ్రీని అభినందించారు.ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుక్క బన్నాజీ, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం వేములవాడ శాఖ అధ్యక్షులు తడగొండ సత్తయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు






**మంథని (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. మంథనిలోని క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అనంతరం జాతీయ గీతం "జన గణ మన" ఆలపించారు. విద్యార్థిని విద్యార్థులు, వివిధ వేషాదారణతో పాటు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని అందరిని అలరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి ప్రోత్సాహ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణవేణి పాఠశాల యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు లక్షన్నర నగదు అందజేత

**- డబిల్పూర్ మాజీ సర్పంచ్ పై ప్రశంస జల్లులు**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వీర్లపల్లి రాజమల్లారెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీర్లపల్లి రాజమల్లారెడ్డి ప్రతి సంవత్సరం వీర్లపల్లి అంజిరెడ్డి ట్రస్ట్ పేరుతో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పది మంది విద్యార్థులకు అందజేసే నగదు పురస్కారాన్ని, ప్రశంస పత్రాలను ప్రసాద్ సీడ్ పరిశ్రమ యాజమాన్యంతో కలిసి రూ.లక్షన్నర నగదును విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ కమిటీ అధ్యక్షురాలు దుడ్డు మీన, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, తలారి అశోక్ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ ఎర్ర సత్యనారాయణ మాజీ ఎంపిటిసి సుంచు సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యుడు తాళ్ళ హరిప్రసాద్, తాళ్ళ నర్సింహ, కంబాల మహేష్, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ లతో పాటు లయోలా కళాశాల లెక్చరర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ఐక్యత కోసం కృషి చేస్తా

**- బీసీ,ఎస్సీ,ఎస్టీ కమిటీ నూతన అధ్యక్షులు : మాడిశెట్టి గంగయ్య**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో శుక్రవారం బీసీ,ఎస్సీ,ఎస్టీ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా మాడిశెట్టి గంగయ్య,ఉపాధ్యక్షులుగా కొంకటి దిలీప్,ప్రధాన కార్యదర్శిగా కట్కూరి సుధాకర్, గౌరవాధ్యక్షులుగా బూరుగు మోహన్, కోశాధికారిగా బత్తిని అనిల్, కార్యవర్గ సభ్యులుగా కట్కూరి ఆంజనేయులు,కుర్మ రవి, మనోహర్,ఎం.ముత్తయ్య తదితరులు బాధ్యతలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాడిశెట్టి గంగయ్య మాట్లాడుతూ ౦ ముందుగా కమిటీ నూతన కార్యవర్గానికి, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, "బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల ఆర్థిక,సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తాను. అన్ని వర్గాల మధ్య ఐక్యత,పరస్పర సహకారం పెంపొందించే దిశగా కార్యక్రమాలు చేపడతానని, తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువాలతో నూతన కార్యవరాన్ని ఘనంగా సన్మానించారు.

# సిఐ బాబికి ఉత్తమ సేవ పురస్కారం

**- ప్రత్యేకంగా అభినందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**ఎస్పీ హర్షవర్ధన్ రాజు, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ )** పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించి శాంతి భద్రత తో పాటు కేసులు పరిష్కారం చేసినందుకు వచ్చిన కొద్ది కాలంలోనే విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ పలు నేరాలను అదుపు చేయడంతో పాటు ఉన్నతమైన స్థాయిలో పేరు సంపాదించుకున్న రక్షణ క్రియాత్మక రంగాలలో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా నాయుడుపేట అర్బన్ సీఐ బాబి స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా శుక్రవారం ఉత్తమ సేవా పురస్కారం ప్రశంసాపత్రాలు అందుకున్నారు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , ఎస్పీ హర్షవర్ధన్ రాజు, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో విధులు నిర్వహించడం, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పథకాలు స్వీకరించడం ఆనందదాయకమని, ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభ కనబరిచి, ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని అన్నారు. అదేవిధంగా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలని సూచించారు.రానున్న రోజుల్లో ఇంకా బాగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వం నుంచి మరిన్ని పథకాలు సాధించాలన్నారు. అలాగే ఇతర సిబ్బంది కూడా పతకాలు అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు ఎస్పీ హర్షవర్ధన్ రాజు

### సిఐ లభినందించిన డీఎస్పీ చెంచు బాబు

నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు అర్బన్ సిఐ భాబిని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షించారు. ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని ఆకాంక్షించారు.పలువురు అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం

**- విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షులు : ఉదారి నరసింహా చారి**
**- విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఉదారి నరసింహా చారి ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించి,జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ "స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి. వారి కలల భారత నిర్మాణానికి ప్రతి పౌరుడు కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు అక్కపల్లి శంకరయ్య,భూమయ్య, ఉదారి రమేష్,రాజూరి కిరణ్, తుమ్మనపల్లి కిరణ్,బక్కయ్య, బ్రహ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారధి ప్రతిభకు పురస్కారం

**- ప్రశంసా పత్రం అందుకున్న గడ్డం శ్రీనివాస్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవ పురస్కారం సమాచారశాఖ (ఐ అండ్ పీఆర్) తెలంగాణ సాంస్కృతిక సారధి విభాగంలో విధులు నిర్వహణలో విశిష్టత కనబరచిన సందర్భంగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని గడ్డం శ్రీనివాస్ అందుకున్నారు.

## జైలు సిబ్బందికి ఉత్తమ సేవా

# ప్రశంస పత్రాలు అందజేత



**కీసర (ప్రశ్న న్యూస్)** విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అదే స్ఫూర్తి,అంకిత భావంతో ప్రజలకు సేవలందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు.శుక్రవారం 79 వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదగా చర్లపల్లి కేంద్ర కారాగారంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెడ్ వార్డర్ జగదీష్,వార్డర్ ఎండి ఫయాజ్,రవీందర్ రెడ్డి,పవన్ కుమార్ లకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# సర్జంట్ రవి ప్రసాద్ సతీమణిని ఘనంగా సత్కరించిన వాయుసేన అధికారులు



**నాచారం(ప్రశ్న న్యూస్)** 1999 కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కార్గిల్ సైనికులకి మేమున్నామంటూ కార్గిల్ నుండి 540 మంది వీరమరణం పొందిన వారిలో మల్లాపూరు కు చెందిన సర్జంట్ పీవీఎన్ రవిప్రసాద్(వాయు సేన) సతీమణి కుటుంబాన్ని ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్గిల్‌లోని 8 మౌంటెన్ హెడ్‌క్వార్టర్స్‌కి చెందిన ప్రతినిధులు వచ్చి, రవిప్రసాద్ కుటుంబానికి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. అనంతరం రవిప్రసాద్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబేదార్ మారుతి, హేవల్దార్ రమేష్ రెడ్డి, జి.మారుతి మాట్లాడుతూ ఫరెవర్ ఇన్ ఆపరేషన్స్" అనే మారుపేరుతో పిలువబడే 8 మౌంటైన్ డివిజన్, యుద్ధం మరియు శాంతి సమయంలో ప్రతి సవాలుతో కూడిన పనిని విజయవంతంగా నిర్వర్తించడం ద్వారా దేశాన్ని గర్వించేలా చేసిందన్నారు. కార్గిల్ యుద్ధంలో అమరవీరులైన అధికారులు, సర్దార్ సాహిబన్, సైనికుల త్యాగం, ధైర్యానికి నివాళులు అర్పించడంలో 8 మౌంటైన్ డివిజన్ ఎల్లప్పుడూ గర్వంగా భావిస్తుందన్నారు. ఈ క్రమంలో, గత సంవత్సరం రజతోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, 2025 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా, వ్యక్తి జ్ఞాపకార్థం, గౌరవార్థం 8 మౌంటైన్ డివిజన్ నుంచి అమరవీరుల ఇంటికి బహుమతిని పంపించడం జరిగిందన్నారు. ఇది వారి ధైర్యం, త్యాగానికి చిహ్నం. అలాగే జ్ఞాపకాలను మీతో సజీవంగా ఉంచాలని మేము కోరుకుంతున్నామని తెలిపారు.దేశం కోసం తమ కుటుంబ%శీ% త్యాగం చేసిన మీకు, మీ కుటుంబానికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. మీ ప్రియమైన వ్యక్తి జ్ఞాపకార్థం మేము ఎల్లప్పుడూ మీతో నిలుస్తాము. వారి శౌర్యం, ధైర్యం మరియు త్యాగాల వారసత్వాన్ని రాబోయే తరాలకు ముందుకు తీసుకెళ్లడం కూడా మేము కొనసాగిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జగదీష్ తదితరులు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**
**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**- ఉత్తమ సేవలు అందించిన అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలు పంపిణీ**
**- లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ**



**వేములవాడ / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్,జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసినస్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

**లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ** జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు,ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




కాప్రా (ప్రశ్నన్యూస్ )79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా గావించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులు ఎప్పుడు ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా తన వద్దకు రావచ్చని తెలిపారు.

## మహబూబ్ నగర్ కోర్టులో

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- జూనియర్ న్యాయవాదులకి బహుమతుల ప్రధానం**



**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)** 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మహబూబ్ నగర్ కోర్ట్ ప్రాంగణంలో కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ జూనియర్ న్యాయవాదులకు నిర్వహించిన నూతన క్రిమినల్ చట్టాల పరీక్షలో మొదటి విజేత సయ్యద్ ఉబైదుల్లా కి రూ.10,000,ద్వితీయ విజేత ఇలియాస్కి - రూ. 6000తృతీయ విజేత జ్యోతి కి రూ. 5000 నగదు బహుమతి పరీక్షలో పాల్గొన్న ఇతర జూనియర్ న్యాయవాదులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరీ బహుమతులులి ప్రధానం చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపి రెడ్డి, రెండవ అడిషనల్ జిల్లా న్యాయమూర్తి శారద దేవి, ఇతర న్యాయమూర్తులు ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్టుగా పురస్కారం అందుకున్న సంతోష్



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా జిల్లా ఉత్తమ జర్నలిస్టుగా పురస్కారం అందుకున్న కటకం సంతోష్. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కటకం సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, అడుగడుగునా అమూల్యమైన సలహాలు ఇచ్చిన పాఠకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా జిల్లా ఉత్తమ జర్నలిస్టుగా పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ సంతోషానికి కారణమైన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా అల్లే రమేష్, విజయ్ బాబు జిల్లాలోని మరికొంతమంది జర్నలిస్టులు కటకం సంతోష్ కుమార్ అభినందనలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న

# మాచర్ల హౌసింగ్ ఏఈ మరియదాస్

నరసరావుపేట, : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ఉత్తమ అవార్డును మాచర్ల హౌసింగ్ ఏఈ సాతులూరి మరియదాస్ అందుకున్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న మరియదాస్ తన సేవను గుర్తించినందుకు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జెసి, డిఆర్ఓ మురళి, హౌసింగ్ పిడిలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందిస్తానని ఆయన అన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారి వేషధారణ

**స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా చిన్నారి అయాజ్ వేసిన సుభాష్ చంద్రబోస్ వేషధారణ అందరిని ఆకట్టుకుంది.**



# అమ్మ కడుపుతో..
# అద్దె వ్యాపారం



## - అక్రమ సరోగసీ, ఎగ్ ట్రేడింగ్ గుట్టురట్టు
## - కొడుకు సహకారంతో తల్లి దందా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అక్రమ సరోగసీ %ఽ% ఎగ్ ట్రేడింగ్ సెంటర్ ముఠాగుట్టు రట్టు చేశారు మేడ్చల్ ఎస్ఓటీ, పేట్ బషీరాబాద్ పోలీసులు. ఇటీవల సృష్టి ఫర్టిలిటీ సెంటర్ ద్వారా డాక్టర్ నమ్రత పిల్లల కోసం ఎంతో మంది జంటలను మోసం చేసిన ఘటన మరువక ముందే అలాంటి మరో ముఠాను వైద్యారోగ్య శాఖ, పోలీసులు గుర్తించారు. మాదాపూర్ కేంద్రంగా పిల్లలు లేని జంటల ఆవేదనను డబ్బు కోసం వాడుకున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ జిల్లా పెట్ బషీరాబాద్‌లోని మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి ఏ లక్ష్మి, గతంలోనే ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పనిచేసిందని తెలిపారు. ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి (జెఎన్టీయూలో ఇంజనీరింగ్ పూర్తి చేశాడు). ఈ అక్రమ వ్యాపారంలో తల్లికి తోడుగా పనిచేస్తున్నాడని పోలీసులు గుర్తించారు.

### మానవ అక్రమ రవాణా కేసులో నిందుతురాలు..

డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎగ్ డోనర్ లేదా సరోగేట్ మదర్‌గా చేయించి, లక్ష్మిరెడ్డి గ్యాంగ్ భారీ లాభాలు పొందింది. ఈ క్రమంలో, పోలీసులు నిందితుల వద్ద నుండి నగదు, ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, సిరంజీలు, గర్భధారణ మందులు, స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో లక్ష్మీ నిందితురాలని పోలీసులు గుర్తించారు. సృష్టి ఫర్టిలిటీ హాస్పిటల్ ఉదంతంతో నగరంలో నకిలి ఫర్టిలిటీ సెంటర్లపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో సరోగసి, ఐవీఎఫ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న తల్లీకొడుకును అదుపులోకి తీసుకున్నారు. సరోగసీ రెగ్యులేషన్ యాక్ట్, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ యాక్ట్, ఇంకా బీఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

### అసలేం జరిగిందంటే..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరిపేటకు చెందిన లక్ష్మి రెడ్డి, ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి సుచిత్ర, పద్మా నగర్ ప్రాంతాల్లో నివాసం ఉంటూ అక్రమంగా సరోగసీ %ఽ% ఎగ్ ట్రేడింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుండి పిల్లలు లేని మహిళలను తీసుకువచ్చి, తన ఇంట్లో ఉంచి, సరోగసీ ఐవీఎఫ్ పద్ధతి ద్వారా గర్భం దాల్చేలా చేసి, చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. జేఎన్టీయూలో కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నరేందర్ రెడ్డి, తల్లికి తోడుగా ఈ అక్రమ క్లినిక్ నడపడంలో సహకరించాడు. లక్ష్మి రెడ్డికి గతంలోనే ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో, మాదాపూర్‌కు చెందిన హెగ్డే, లక్స్ ఆసుపత్రులతో సంబంధాలు పెంచుకుని ఈ రహస్య క్లినిక్‌ను నడిపినట్లు వైద్యారోగ్య శాఖ ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసులు నిందితులైన తల్లి కొడుకులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి ?6.47 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. లెనోవో ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, సిరంజీలు, హెగ్డే హాస్పిటల్ కేస్ షీట్లు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, 5 స్మార్ట్‌ఫోన్లు, 1 కీప్యాడ్ మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు సహకరించిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హైదరాబాద్‌లో లవ్ జీహాద్‌కు
# పాల్పడుతున్న పాకిస్తానీ

- హిందూ యువతి మతం మార్చి మోసం- పైపై మెరుగులకు మోసపోతున్న హిందూ యువతులు
- హిందూ యువతులకు అవగాహన కల్పించాలి
- హైదరాబాదులో గుట్టు చప్పుడు కాకుండా జోరుగా లవ్ జిహాద్
- మతం మార్చడానికి హిందూ యువతులను టార్గెట్ చేస్తున్నవైనం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హిందూ యువతులను టార్గెట్ చేస్తూ మతం మారుస్తూ వాళ్ళని శారీరకంగా వాడుకుంటూ కొన్ని రోజుల తర్వాత చంపడమా లేక వదిలి వేయడమా తెలియని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో యదేచ్చగా సాగుతోంది. ఇలాంటి సంఘటనలు వెలుగులోకి రాకుండా లోలోపలనే జరిగిపోతున్నాయి. దానితో ఎంతోమంది యువతులు తమ ప్రాణాలను మనాలను కోల్పోతున్నారు. అయినా హిందూ యువతులలో కనీస మార్పు రాకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. అతను పాకిస్తాన్ నుంచి వచ్చాడు. జాతీయత దాచి పెట్టాడు. అక్రమ పత్రాలతో ఉద్యోగం సంపాదించుకున్నాడు. ఆఫీసులో హిందూ యువతిని ప్రేమ పేరుతో ముగ్గులోకి లాగాడు. ఇస్లాంలోకి మార్చాడు. కొన్నాళ్లు కాపురం చేసి మళ్లీ వేరే అమ్మాయిని ట్రాప్ చేశాడు. భార్యను వదిలేశాడు. ఇప్పుడా హిందూ యువతి పూర్తిగా మోసపోయింది. కానీ ఇంకెవరూ మోసపోకూడదని లవ్ జీహాద్ కు బలి కాకూడదని ధైర్యంగా పోలీసుల వద్దకు వచ్చింది. ఆమెకు అండగా సినీ నటి కరాటే కల్యాణి ఉన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మౌంట్ బంజారా కాలనీలో పాకిస్థాన్ మూలాలున్న ఫహద్ అనే వ్యక్తి, కీర్తి అనే హిందూ యువతిని మతం మార్పు చేయించి 2016లో వివాహం చేసుకున్నాడు. ఆమె పేరు మార్చి "దోహా ఫాతిమా"గా పెట్టాడు. ఫహద్ హైటెక్ సిటీలో సీపాల్ అనే కంపెనీలో పని చేస్తున్నాడు. ఆఫీసులో పనిచేసే మరో మహిళను ట్రాప్ చేశాడు. ఆమెను కూడా మతం మార్చి పెళ్లి చేసుకున్నాడో లేదో తెలియదు కానీ కాపురం పెట్టేశారు. ఈ విషయం తెలియడంతో దోహాఫాతిమా వారిని వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు ఫహద్, ఆ మహిళను అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, ఫహద్ 1998లో పాకిస్థాన్ నుంచి భారత్ వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. అతను ప్రేమ, వివాహం పేరుతో యువతులను లక్ష్యంగా తీసుకొని మతమార్పిడి చేయించేవాడని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు ఫహద్ గత రికార్డులను పరిశీలిస్తూ, మరే ఇతర బాధితులు ఉన్నారా అని ఆరా తీస్తున్నారు. ఫహద్ ప్రేమ, వివాహం పేరుతో యువతులను మతం మార్పిడి చేయించేవాడన్న ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. బాధితురాలు కీర్తి అలియాస్ దోహా ఫాతిమా తనకు న్యాయం చేయాలని సినీ నటి, ఉద్యమకారిణి అయిన కరాటే కల్యాణిని ఆశ్రయించారు. కీర్తి కరాటే కల్యాణి దూరపు బంధువు కావడంతో ఆమె కొంత మందితో కలిసి బంజారాహిల్స్ లో ఉంటున్న పాకిస్తానీ వ్యక్తి ఫహద్ ఇంటికి వెళ్లారు. అప్పటికే అక్కడ ఆయన సహజీవనం చేస్తున్న మహిళతో సరసాలు సాగిస్తున్నారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఫహద్ జాతీయతపై పరిశీలన చేస్తున్నారు.

పాకిస్తాన్ జాతీయుడికి హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగం ఎలా వచ్చిందన్నదానిపై ఆరా తీస్తున్నారు. అదే సమయంలో అతను ఇక్కడే ఉండి ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు హిందూ అమ్మాయిల్ని ఎందుకు ట్రాప్ చేస్తున్నాడన్నదానిపైనా ఆరా తీస్తున్నారు. అతను పని చేస్తున్న కంపెనీలోనూ ఫహాద్ ప్రవర్తనపై ఆరా తీస్తున్నారు. అయితే అతను అనుమానాస్పదంగా ఏమీ ప్రవర్తించలేదని ప్రేమించుకుని ఇష్టాపూర్వకంగానే మతం మార్చుకున్నారని కానీ విబేధాలు రావడంతో దూరంగా ఉంటున్నారని అందుకే వివాదం వచ్చిందని ఫహాద్ స్నేహితులు చెబుతున్నారు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

### చిత్ర పరిశ్రమలో రజనీకాంత్‌కు
# 50 ఏళ్లు పూర్తి

- సూపర్ స్టార్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారతీయ సినీ పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్, తన సినీ ప్రస్థానంలో 50 వసంతాలు పూర్తి చేసుకున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రజినీకాంత్ సినీ ప్రయాణం స్ఫూర్తిదాయకమని, చరిత్రాత్మకమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, "చిత్ర పరిశ్రమలో కీర్తివంతమైన 50 ఏళ్లు పూర్తి చేసుకున్న రజనీకాంత్‌కు నా అభినందనలు. ఆయన సినీ ప్రయాణం ఒక చారిత్రక మైలురాయి" అని అన్నారు. విభిన్నమైన పాత్రలతో ఆయన కనబరిచిన అద్భుత నటన, తరతరాల ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేసిందని ప్రధాని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా రజనీకాంత్ మరిన్ని విజయాలు అందుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## కొడుకు చదువుల కోసం అమెరికాకు కవిత

- ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌తో సమావేశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో కలిశారు. తన చిన్న కుమారుడు ఆర్యను గ్రాడ్యుయేషన్‌లో చేర్పించడం కోసం ఆమె అమెరికా వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె తన కుమారుడికి తాత ఆశీర్వాదం కోసం ఫామ్ హౌస్‌కు వెళ్లారు. మధ్యాహ్నం అక్కడే భోజనం చేశారు. తండ్రి ఫామ్ హౌస్‌లో దాదాపు గంట పాటు ఉన్న కవిత, తొలుత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. అనంతరం తల్లితో మాట్లాడారు. కుమారుడి చదువుల కోసం అమెరికా వెళుతున్నట్లు వారికి తెలియజేశారు. ఆర్య తన తాత ఆశీర్వాదం తీసుకున్నారు. కేసీఆర్, కవిత పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆమె హైదరాబాద్ తిరిగి వచ్చారు. తన చిన్న కుమారుడు ఆర్యను కాలేజీలో చేర్పించేందుకు అమెరికా వెళుతున్న కవిత, అక్కడ 15 రోజులు ఉండనున్నారు. శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి అమెరికాకు బయలుదేరనున్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సెప్టెంబర్ 1న ఆమె తిరిగి హైదరాబాద్ రానున్నారు.

### ధర్మస్థలపై కుట్ర త్వరలోనే
## బయటకు వస్తుంది

- ఆరోపణలు రుజువు కాకపోతే కఠిన చర్యలు



బెంగళూరు (ప్రశ్న న్యూస్) కర్ణాటకలోని ధర్మస్థలలో సామూహిక ఖననం కేసుపై ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మస్థల పుణ్యక్షేత్ర ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతోందని చెప్పారు. త్వరలోనే ధర్మస్థలపై జరగుతున్న కుట్ర బయటకు వస్తుందని అన్నారు. ఈ అంశంపై చేసిన ఆరోపణలు రుజువుకాని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మస్థలకు అనుకూలంగానో లేదా వ్యతిరేకంగానో తాను మాట్లాడటం లేదని శివకుమార్ చెప్పారు. చట్టానికి ఎవరూ అతీతం కాదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారని చెప్పారు. ఈ అంశంపై హోం మంత్రి పరమేశ్వర సోమవారం అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. ఆ ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు సిట్ ఏర్పాటు చేసి, విచారణకు ఆదేశించామని శివకుమార్ చెప్పారు. సిట్ దర్యాప్తుకు కాలపరిమితి ఉంటుందని, ఈలోపు సిట్ దర్యాప్తుకు భంగం కలిగించేలా వ్యవహరించకూడదని భావిస్తున్నామని అన్నారు. 1995–2014 మధ్య తాను పనిచేస్తున్న సమయంలో ధర్మస్థల ఆలయ నిర్వాహకుల ఆదేశాల మేరకు మృతదేహాలను పాతిపెట్టినట్టు 61 ఏళ్ల ఓ వ్యక్తి ఆరోపించాడు. ఆ ఆలయంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసినట్టు చెబుతున్న ఆ వ్యక్తి వందల సంఖ్యలో మృతదేహాలను గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేశారని చెప్పాడు. అందులో మహిళలు, మైనర్ బాలికల మృతదేహాలు అధికంగా ఉన్నాయని కొందరిపై లైంగికదాడి జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం కూడా ఇచ్చాడు. వాంగ్మూలం ఇచ్చిన వ్యక్తికి సిట్ రక్షణ కూడా కల్పిస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588